303570

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS



ఆంధ్రపత్రిక

పండిత డి.గోపాలాచార్యులవారి
రక్తశోధక రక్తవృద్ధికి
చ్యవనప్రాశన దగ్గులకు
1898 నుండి ప్రసిద్ధి గాంచినట
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్
100 డి.వి.నగర్, మదరాసు 17

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ సోమవారం 14—12—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 250 6 పుటలు 12 పైసలు

ఇందిరాగాంధీని పతనంచేసే లక్ష్యంతోనే జాతీయస్థాయిని ప్రజాస్వామ్య పార్టీలు కలవాలి

స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ మసానీ స్పష్టీకరణ

రాష్ట్రాల స్థాయిని ఎన్నికల పొత్తులు

రైతులపై మాత్రమే ఆధారపడిన పార్టీ స్వతంత్ర పార్టీని గూర్చి మసానీ వివరణ

సేలం, డిసెంబరు 13 : తమ పార్టీ కేవలం రైతులమీదనే ఆధారపడి ఉన్నదనీ, పెట్టుబడిదారులమీద, మాజీ సంస్థానాధీశులమీద ఆధారపడి లేదనీ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. మసానీ తెల్పారు.

కుటుంబాలపై పరిమితులు ఆవశ్యకమనీ, ఇంటి పరిమితులేవి విధించకుండానే భూమి పై పేదలకు భూములు ఇవ్వవచ్చునికూడా ఆయన తమిళనాడు స్వతంత్రపార్టీ మహాసభల ప్రారంభిస్తూ అన్నారు.

[illegible] పంచవర్ష ప్రణాళికలు అమలు [illegible] ధరలూ కూడా నిత్యావసర వస్తువుల [illegible] రీతిగా ఉన్నాయనీ, జనసామాన్యలో మహాగా[illegible] ప్రమాణం పెరుగలేదనికూడా అన్నారు.

ముఖ్యాల పరి[illegible] లకు పెందలవి [illegible] లాటరీ టికెట్లు [illegible] చేసింది. కెదరింపు

కొచ్చిన్, డిసెంబరు 13 : తమ పాలక బాధలను తగ్గించేందుకు ప్రభుత్వం వివిధమైన చర్యలు తీసుకుంటుంది. లాటరీ టికెట్లు అమ్మకం నిలుపుదల చేస్తామని కేరళ ప్రభుత్వం లాటరీ విజేతలు 8,500 మంది బెదరించారు.

లాటరీ టికెట్ల అమ్మకాలను ఇప్పటికే లాభాలనుంచి పూర్తిగా మినహాయించాలని రాష్ట్రముఖ్యమంత్రి కేరారు విజ్ఞప్తి చేసి ఉన్నారు.

నిరుపయోగమని వివరణ

సేలం, డిసెంబరు 13 : కేంద్రంలో శ్రీమతి గాంధీ నాయకత్వంగల పార్టీని అధికారంలోంచి తొలగించేందుకు ప్రజాస్వామ్యంలో విశ్వాసంకల అన్ని పార్టీలు జాతీయ సాయిలో పొత్తు కుదుర్చుకోవాలని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. మసానీ నేడు విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి గాంధీని అధికారంలోంచి దింపివేయడానికి, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం, ప్రభుత్వాలను కూలద్రోయడం వంటి నమలకు పాల్పడడం స్వతంత్రపార్టీకి ఇష్టం లేదనీ, ప్రజాస్వామిక పద్ధతులలో వ్యవహరించడం తమ పార్టీ అభిమతమనీ కూడా శ్రీ మసానీ తమిళనాడు స్వతంత్రపార్టీ మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు. ప్రజాస్వామ్యంలో విశ్వాసం కల పార్టీలన్నీ ఆమోదించదగిన కార్యక్రమం ప్రాతిపదికగా, జాతీయ స్థాయిలో పొత్తు కుదుర్చుకోవడమే ఈ లక్ష్య సాధనకు ఏకైక మార్గమని ఆయన తెలిపారు.

ఇదివరకే పార్టీల మధ్య రాష్ట్రాలవారీ సర్దుబాటులు చేసుకోవడం అర్థరహితమనీ, ఒక పార్టీ ఒక రాష్ట్రంలో తాను మద్దతు యిచ్చిన మరొక పార్టీని వేరొకచోట వ్యతిరేకించడాలు దరి శ్రీ మసానీ చెప్పారు. తమిళనాడులో అధికారంలో ఉన్న డి.ఎం.కె. తో సంబంధాలను త్రెంచుకోవాలని రాష్ట్ర స్వతంత్రపార్టీ తీసుకున్న నిర్ణయాన్ని ఈ సందర్భంలో ఆయన ప్రశంసించారు.

ప్రజాస్వామ్యంలో విశ్వాసంకల అన్ని రాజకీయ పక్షాలు నిలిచిమై మాతృ రాజకీయ పక్షంగా ఏర్పడాలని శ్రీ పి. రాజగోపాలాచారి కోరుతున్నారనీ, అందువల్ల ఆయన తమ పార్టీని రద్దు చేసుకుని కాంగ్రెసులో దానిని విలీనం చేయాలనీ భావిస్తున్నారనడం పొరపాటనీ శ్రీ మసానీ స్పష్టం చేశారు.

గత కొన్ని మాసాలలో రాజకీయవాదులు ప్రజలకు అన్యాయం చేశారనీ, అందువల్ల ప్రజాస్వామ్యాన్ని ప్రమాదం నుంచి రక్షించేందుకు ఈ పొత్తును సాధించే నిమిత్తం ప్రజలు చొరవ తీసుకుని కృషిచేయాలని శ్రీ మసానీ విజ్ఞప్తి చేశారు.

గత వారము న్యూఢిల్లీలో తాను శ్రీ కె. కామరాజుతో చర్చలు జరిపామనీ, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే పార్టీలన్నీ జాతీయ స్థాయిలో పొత్తు కుదుర్చుకోవాలన్న అభిప్రాయంతో ఆయన పూర్తిగా ఏకీభవించారని తెలిపారు.

పొత్తు కుదుర్చుకొనే విషయమై సంస్థా కాంగ్రెసు ఇటీవల చేసుకున్న నిర్ణయం పట్ల శ్రీ మసానీ హర్షం వ్యక్తం చేశారు. అయితే ఆ పార్టీ ప్రతిపాదనలేమిటో తాను తెలుసుకోదలచామన్నారు. ప్రజాస్వామ్య రక్షణకై ఇలాంటి కృషి జరగాలని ప్రజలు చాలకాలం, ఒర్పుతో ఎదురు చూచారని చెప్పారు. ఈ సందర్భంలో ఏ సూచననైనా పరే పరిశీలించి అవగాహనకు రావడానికి స్వతంత్రపార్టీ సంసిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు.

సామ్యవాదమంటే వ్యక్తి ప్రయోజనాలను, స్వేచ్ఛను సమాజానికి అర్పించడమనీ, ఇంగిత జ్ఞానం గల ఏ వ్యక్తి దానిని ఆమోదించజాలడనీ శ్రీ మసానీ చెప్పారు. కాంగ్రెసు కావాలంటున్న సామ్యవాదం కారల్‌మార్క్సు ప్రతిపాదించిన ప్రభుత్వ పెత్తందారీతనం కాగలదని కూడా ఆయన తెలియజేశారు.

దేశ సమస్యలను పరిష్కరించేందుకు తమ పార్టీ గాంధిమార్గాన్ని అనుసరిస్తోందనీ, తమకు గాంధి మార్గంకావాలో, మార్క్సు మార్గం కావాలో నిర్ణయించుకోవలసిన పని ప్రజలేనని శ్రీ మసానీ అన్నారు. గాంధిజీ సామ్యవాదాన్ని వ్యతిరేకించారనీ, సామ్యవాదమన్న పదంకళంకితమైనదనీ, చెక్కు దేశాలలో అది ఒక శాపంవలె పరిణమించిందనీ తెలిపారు. కొద్ది సంవత్సరాల తరువాత భారతదేశంలో సైతం నేదిక మీదకు వచ్చి, సామ్యవాదాన్ని బలవంతపెడ్తే ధైర్యం ఎవరికీ ఉండదని కూడా ఆయన అన్నారు.

వాషింగ్టన్, డిశంబరు 13 : సోవియట్ యూనియన్ యీ ఏడాది ఇంతవరకు నిన్న చేసిన అణు పాటవ ప్రయోగంతో ఎనిమిది సార్లు భూగర్భ లోతుల అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపింది.

నిన్న రష్యా భూగర్భాన్ని అణుపాటవ పరీక్ష ఒకటి జరిపిందని తెలియవచ్చింది.

'పొత్తు సాధిస్తాం'

శ్రీ నిజలింగప్ప విశ్వాసం

బెంగుళూరు, డిశంబరు 13 : ఇటీవల లక్నో సమావేశంలో తమ పార్టీ నిర్వహించిన కనీస ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికగా ప్రజాస్వామిక పక్షాలన్నిటితోనూ లక్ష్యసాధనకు అవసరమైన ఏర్పాట్లు చేసుకొనవచ్చునన్న దృఢ విశ్వాసం తమకు కలదని సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు ఇక్కడ చెప్పారు.

ఇతర ప్రజాస్వామిక పక్షాలతో తమ పార్టీ కుదుర్చుకొనగల ఎన్నికల సర్దుబాట్లు, ఆ పార్టీల మధ్య ఇతోధికమైన అవగాహనకు మరింత బాగా కలసి పనిచేయడానికి, పొత్తుకు దారితీయగలవనీ, సుస్థిర ప్రభుత్వాల ఏర్పాటుకు సైతం అవి తోడ్పడవచ్చునని కూడా శ్రీ నిజలింగప్ప ఢిల్లీకి బయలుదేరి వెళ్లేముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

కలిసికట్టుగా ఎన్నికలలో పాల్గొంటున్నప్పుడు పొత్తు, సహకారం,ఎన్నికల సర్దుబాట్లు అన్న పదాల మధ్య భేదమేమీ తమకు కనిపించదని విలేకరులు ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఆయన అన్నారు.

పార్టీల మధ్య ఇలాంటి పొత్తు మూలంగా ప్రజాస్వామిక పక్షాలన్నీ ఒక వైపున, ప్రజాస్వామ్య వ్యతిరేక పక్షాలన్నీ మరొక వైపున సంఘటితం అయ్యే అవకాశం ఏర్పడవచ్చునని ఒక విలేకరి చేసిన సూచనతో కూడా ఆయన ఏకీభవించారు.

ఈసందర్భంలో కొన్నిపార్టీల నాయకులతో అప్పుడే తాము మొదటి దఫా చర్చలు జరిపామనీ, ఢిల్లీ చేరిన తరువాత బహుశా తుదిసారి సాయంత్రం తాము వారితో రెండవ పరుసటి చర్చలు జరుపగలమనీ కాంగ్రెసు అధ్యక్షులు తెలియజేశారు.

స్వతంత్రపార్టీ, జనసంఘంలతో మాత్రమే పొత్తు కుదుర్చుకోనడానికి తాము ప్రయత్నిస్తున్నట్లు కొత్త కాంగ్రెసు చేస్తున్న ప్రచారానికి భిన్నంగా పి.ఎస్.పి., ఎస్. ఎస్. పి., బి. కె. డి., సహా వివిధ పార్టీలలోని అన్ని వర్గాలవారితోనూ తాము చర్చలు జరుపుతున్నామన్నారు.

మధ్యంతర ఎన్నికలు జరిగే పక్షాన అందుకు తమ పార్టీ సంసిద్ధంగా ఉన్నదని శ్రీ నిజలింగప్ప చెప్పారు. ఎన్నికలలో పోటీ చేయడానికి తమ పార్టీకిగల వనరుల విషయంలో ఆందోళన అవసరమనీ, కూపన్ల ద్వారా కొంత ధనం అప్పుడే సేకరించడం జరిగిందనీ, చట్టానికి లోబడి ప్రచారం కోసం, ఇతర అవసరాల కోసం డబ్బు ఖర్చు చేసే స్థోమతు ఉంటుందనీ తెలిపారు. ఎన్నికల నిమిత్తం శ్రీ కామరాజు కూపన్ల ద్వారా తమిళనాడులో అప్పుడే రు. 15 లక్షలనుంచి రు. 20 లక్షల వరకు వసూలు చేశారని ఆయన వివరించారు.

మధ్యంతర ఎన్నికలు జరిగే పక్షంలోనూ, పార్లమెంటును రద్దు చేయాలని ప్రధాన మంత్రి కోరే పక్షంలోనూ, ఆమె సలహాను ఆమోదించే ముందు రాష్ట్రపతి ఒకటికి రెండు సారులు ఆలోచించాలనీ, ప్రస్తుత ప్రభుత్వాన్ని వైస్రాయి ప్రభుత్వంగా ఉండి, కమ్యూనిస్టు, డి.ఎం.కె., అకాలీ, ముస్లిం లీగ్‌ల మద్దతుతో అధికారంలో కొనసాగుతూ ఉండటమే ఇందుకు కారణమనీ శ్రీ నిజలింగప్ప అన్నారు. ఒక వేళ రాష్ట్రపతి ఆ సలహాను ఆమోదించి, పార్లమెంటును రద్దు చేసినా మాతమ పార్లమెంటు ఏర్పడేవరకు అన్ని పార్టీల ప్రతినిధులతో జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకావడం అవసరమని వ్యక్తిగతంగా తాము భావిస్తున్నామని శ్రీ నిజలింగప్ప తెలిపారు.

గుజరాత్‌లో తమ పార్టీనుంచి కొంతమంది వ్యక్తులు రాజీనామా చేయడం తమకు ఆందోళన కలిగించడం లేదనీ, అది ఇదివరకే తెలిసిన విషయమనీ శ్రీ నిజలింగప్ప కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ అన్నారు.

అసియన్ క్రీడోత్సవాలు :

కుస్తీ పోటీలలో భారత్‌కు స్వర్ణ, రజత కాంస్య పతకాలు

బాంగ్‌కాక్, డిసెంబర్ 13: ఆసియా క్రీడోత్సవాల సందర్భంగా నేటి రాత్రి ఇక్కడ జరిగిన కుస్తీ పోటీలలో భారత్‌కు చెందిన చాంద్‌గీరామ్ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. అంతే కాదు.భారత్‌కు చెందిన జిత్ సింగ్ రజతపతకాన్ని, ఒంప్రకాష్, ముక్తియార్‌సింగ్, నేత్రపాల్‌లు కాంస్య పతకాలను గెలుచుకొన్నారు.

భారత్‌కు మరో స్వర్ణ పతకం

బాంకాక్, డిసెంబర్ 13 : ఇక్కడజరుగుతున్న ఆసియన్ క్రీడోత్సవాలలోనేడుభారత్‌కు చెందిన కమల్‌జిత్ సాంధు స్త్రీల400మీటర్ల పోటీలో స్వర్ణపతకం పొందినది. ఇజిప్టుకు చెందిన అబిలిన్ బజాన్‌కు రజత పతకం, జపాన్‌కు చెందిన హోజుకొవాన్‌కు కాంస్య పతకం లభించినవి.

హాకీలో సంహళంపై భారత్ గెలుపు

హాకి పోటీలో నేడు భారత జట్టు సింహళంపై 6—0 స్కోరు తేడాతో మహా విజయం సాధించింది.

ఆట ప్రథమార్థంలో 8 వ నిమిషంలోనే భారత్‌కు చెందిన హరిచంద్‌కుమార్ మొదటిగోలు కొట్టాడు. తర్వాత హర్బిందర్ సింగ్‌రెండు గోల్స్, బలదేవ్‌సింగ్ ఒక గోలు, కుల్వంత్ సింగ్ రెండు గోల్సు కొట్టారు.

జట్లలోని సభ్యులు పేర్లు ఇవి :

భారత్ : పేరేరా, కుమార్, మేజర్‌సింగ్, కృష్ణమూర్తి, అజిత్‌పాల్‌సింగ్,హర్మిక్‌సింగ్, బల్‌బీర్‌సింగ్, బల్‌దేవ్‌సింగ్, హర్బిందర్‌సింగ్, కుల్వంత్‌సింగ్, హర్‌సరణ్‌సింగ్.

సింహళం: ధర్మరాజా, మికిన్ టైర్, జయసూర్య, పెవెవిరట్నే, సోయల్ పెర్నాండో, అసిక్క, జయార్, విజయన్ సుజాగ్ పెర్నాండో, నిటన్‌జి, ప్యాంగసా.

సెకింగ్ పోటీలు

వెయ్యి మీటర్ల ఫ్రీస్టైల్ సెకింగ్ పోటీలోజపాన్‌కు చెందిన ఇవానకి కిషికి నేడు స్వర్ణ పతకం లభించింది. దక్షిణ కొరియాకు చెందిన కిక్వాంగ్‌సన్‌కు రజతపతకం, మలేషియాకు చెందిన ఇబ్రహిం దాఉద్‌కు కాంస్య పతకం లభించినవి.

కైరూర్, డిశంబర్ 13 : తాత్కాలిక సహాయం కావాలని కోరుతూ రాష్ట్రప్రభుత్వోద్యోగులు డిశంబరు 23 వ జరుపబోవు సమ్మె విషయం రాజస్థాన్ మంత్రివర్గం చర్చించినట్లు తెలుస్తున్నది.

కొండపెళ్ల విరిగిపడి అనేక మోటారు శకటాలు నీటిపాలు

200 మంది దుర్మరణంపాలైనట్లు అధికారవర్గాల అంచనా : కొలంబియాలో దుర్ఘటన

బోగొటా, కొలంబియా, డిశంబరు 13 : ఇక్కడకు 250 కిలోమీటర్ల దూరంలో మంచికొండ పెళ్ల విరిగిపడిన ఘోర దుర్ఘటనలో అనేక మోటారు వాహనాలు కొండలోయలో ప్రవహిస్తున్న నదిలో పడిపోయాయి. 93 మంది జాడ తెలియటం లేదని వరదలో కొట్టుకుపోయారని అధికారులు ప్రకటించారు. కాని అధికార వార్తలు మృతుల సంఖ్య 200 దాకా ఉండొచ్చని తెలుపుతున్నాయి.

కొండ అంచు రోడ్డుపై పోతూవున్న మూడు పెద్ద ప్రయాణికుల బస్సులు, 20 దాకా ఉన్న మోటారుకారులు కొండ పెళ్ల తాడికి ప్రక్కనే ఉధృతంగా పరవళ్లు తొక్కుతూ ఉన్న నదిలో పడిపోయాయి. కొండ అంచుపై నుంచి పెళ్లలు బండలు మట్టి కలసిన బ్రహ్మాండమైన రాళ్లు దొర్లివచ్చి రోడ్డుమీదుగా లోయలోని నదిలో పడి ఆ నదీ ప్రవాహానికి అడ్డుకట్టలాగ నిలిచిపోయాయని తొలివార్తలు తెలుపుతున్నాయి.

ఈ ప్రమాదం జరిగిన గ్రామం పేరుబాడా. ఇది అంటిక్వియా రాష్ట్రంలో ఉన్నది. అంటిక్వియా గవర్నరు 3 మంది దుర్మరణం పాలై ఉండవచ్చును లేదా ప్రవాహంలో కొట్టుకొపోయి ఉండవచ్చునని ప్రకటిస్తూ పూర్తి వివరాలకు ఇంకా కొంత సమయం పేరి ఉండాలని పేర్కొన్నారు.

అయితే పత్రికా వార్తలమేరకు ఘోర దుర్ఘటనవల్ల కమిలారా చూపినవారి కథనాన్ని బట్టి 200 మంది పైగానే ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చునని తెలుస్తోంది.

కడపటి వార్తలందే సమయానికి యేడు శవాలు మాత్రమే దొరికాయి. అయితే గత రాత్రి కొంత వేళకు నదీప్రవాహానికి అడ్డంగా పడ్డ బండరాళ్లను ప్రవాహ వేగం ముక్కలుచేసి ముందుకు దారి చేసుకున్నది గనుక ప్రక్కనున్న, నివాస ప్రాంతాలకు ముంపు భయం తొలగిపోయింది.

తొలివార్తలు

బొగొటా (కొలంబియా): డిసెంబరు 13 ఇక్కడకు ఉత్తరంగా పెంటడా అనే గ్రామానికి దగ్గరగా మంచికొండలలోనుంచి పెద్ద పెళ్ల విరిగిపడి ప్రక్కనే గల రోడ్డుమీద ప్రయాణం చేస్తున్న శకటాలను నదిలోకి దొర్లించివేసింది. ఈ ఘోర ప్రమాదంలో 100 మంది దుర్మరణం పాలైనారు.

పెద్ద మంచికొండ పెళ్ల పైనుంచి అమాంతం జారిపడి మూడు పెద్ద ప్రయాణికుల బస్సులను అనేకకార్లను ఉధృతంగా పున్న నదీ ప్రవాహంలోకి నెట్టివేసింది. సుమారు 50 మందికి పైగా గాయాలైనాయి. బోగొటాకు 250 కిలోమీటర్ల దూరంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. ప్రమాద స్థలానికి వరియైన సమాచార సౌకర్యాలుగాని యాదారి సౌకర్యాలుగాని లేవందువ అధికారులు వెంటనే మృతుల సంఖ్య ఖచ్చితంగా చెప్పలేక సతమతమవుతున్నారు.

'కావుకా' అనే నది ప్రవహిస్తున్న ఈ ప్రాంతానికి సమీపమువుతున్నదనుకుంటున్నారు. సైన్యాలను పిలిపించి వరదల గ్రామీణులను సురక్షిత ప్రాంతాలకు చేర్చే ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాద స్థలానికి అంబ్యులెన్సు శకటాలు, లారీలలో వాలంటీర్లు ప్రయాణమై వెళ్లారు.

మత కలహాల నిరోధానికి తగిన యంత్రాంగం

ప్రభుత్వం రూపొందించాలని ఢిల్లీసభ విజ్ఞప్తి

మత కలహాల నిరోధానికి తగిన యంత్రాంగాన్ని రూపొందించాలని ఇక్కడి మత అల్పసంఖ్యాకులకు వ్యతిరేకంగా మూడు రోజులపాటు జరిగిన జాతీయ మహాసభ నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

అఖిల భారత సంప్రదాయక్త విరుద్ధ సంఘం ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు ప్రధాన మంత్రి ఇందిరాగాంధి నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. దేశంలో అన్ని ప్రాంతాల నుంచి 500 మంది ప్రతినిధులు ఢిల్లీ నుంచి 800 మంది ప్రతినిధులు యీ సభలో పాల్గొన్నారు.

మత కలహాలపై ఈ సభ ఒక తీర్మానం ఆమోదిస్తూ, మత శక్తులను అదుపులో పెట్టేందుకు గూడచారి యంత్రాంగాన్ని రూపొందించే విషయమై జాతీయ సమైక్యతా మండలి చేసిన సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు జరపాలని, మత కలహాల నిరోధంలో వైఫల్యానికి స్థానికాధికారులను బాధ్యులను చేయాలని కోరింది.

మద్రాసులో అరెస్టు అయినవారి విడుదల

మద్రాసు, డిసెంబరు 13 : నిన్న మద్రాసులో సంస్థా కాంగ్రెసు కమిటీ యువజన విభాగంవారు నిర్వహించిన హర్తాల్ సందర్భంగా అరెస్టు అయిన 700 మందిని నేడు తమిళనాడు ప్రభుత్వం విడుదలచేసింది. శుక్రవారం రాత్రి నేర నిరోధ చట్టం క్రింద అదుపులోకి తీసుకున్న వారిని కూడా విడుదల చేయబోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారంనాడు సచివాలయంవద్ద విద్యార్థులపై లాఠీఛార్జీ జరిగినందుకు నిరసనగా హర్తాల్ జరిగింది.

శాసన మండలి కార్యక్రమం

అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ డిశంబరు 13 : కార్యక్రమాల పరిహ సంఘం నిర్ణయాలను శాసనమండలిలో మండలి అధ్యక్షుడు శ్రీ పి రంగారెడ్డి ప్రకటించారు

డిశంబరు 14వ తేదీ శాసనమండలి నారు ప్రభుత్వ బిల్లుల విషయం పరిశీలిస్తారని శ్రీ రంగారెడ్డి చెప్పారు. డిశంబరు 15వ ప్రస్తుత నిరుద్యోగ సమస్యను రాష్ట్రంలో పెరుగుతున్న ధరల విషయం చర్చిస్తారు డిశంబరు 16వ ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి కార్యకలాపాలపై కొద్దిపాటి చర్చ జరుపుతారు. 17వ తేదీన రైతులలో గల ధాన్యం నిల్వల విషయం, 1969—70కి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వార్షిక నివేదికను చర్చిస్తారు. ఇది కొద్దిపాటి చర్చగా సాగుతుంది పాలసీ వగైరాలు నిర్ణయానికి సంబంధించి డిశంబరు 8వ 186వ నిబంధనకు సమాధానం చెప్పవలసివున్నా కొన్ని అంశాలు చర్చిస్తారు.

డిశంబరు 18 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డువారి నివేదికను, వ్యవసాయ కార్యకలాపాలకు మీటరు చార్జీలు ఎక్కువగా పెరగడాన్ని, హైదరాబాద్ నగరంలో వరదల పరిస్థితిని చర్చిస్తారు.

రైల్వే కాలనీలో అంజనేయ విగ్రహం తొలగింపు

పోలీసు అధికారుల దర్యాప్తు

విజయవాడ, డిసెంబరు 13 : సత్యనారాయణపురం రైల్వే కాలనీలో నాలుగులోజుల క్రితం ప్రతిష్ఠించబడిన ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఈ ఉదయం తెల్లవారు జామున కొందరు తవ్వి తీసుకుని వెళ్లారు.

ఇక్కడ రాత్రి సుమారు 2—30 గంటల దాకా భజనలు జరిగాయని తరువాత అక్కడ కొద్దిమందే వుండిపోయారని అందులో కూడా కొందరు అక్కడే పడుకున్నారని అక్కడివారు చెప్పుతున్నారు.

తెల్లవారుజామున సుమారు 3—20 గంటలప్పుడు మామూలు దుస్తులలో వున్న రైల్వే పోలీసు రక్షణ దళం అధికారులు అక్కడికి వచ్చి విగ్రహాన్ని తవ్వించి తీసుకుని వెళ్లారని అక్కడి పడుకొని వున్న శ్రీ గోపాల్ సింగ్ 5 వ బటాలియన్ పోలీసు స్క్వాడ్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడున్నవారిని ఆరవకుండా నోరు నొక్కేసి, ఎటూ పోకుండా పట్టుకొని విగ్రహాన్ని తవ్వించి వేశారని, చివరకు రైల్వే బట్టల అవతల వున్న జీపులలో ఎక్కి వెళ్లి పోయారని అతను తెలియచేశారు. రైల్వే పోలీసు రక్షణ దళ అధికారులను అయన గుర్తుపట్టానని అంటూ వారి పేర్లు కూడా తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ సంఘటన జరిగిన కొద్ది సేపటికి యూనిఫారం ధరించిన రైల్వే పోలీసు రక్షక దళ అధికారులు సిబ్బంది అక్కడికి వచ్చి కాపలా వున్నారు.

5 వ బటాలియన్ ఎస్ ఐ స్పెక్టరు శ్రీ బి. ఎల్. ఎన్. మూర్తి అక్కడికి వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు. అక్కడున్న రైల్వే పోలీసు రక్షక దళ అధికారులను అడిగితే తమకేమీ తెలియదన్నారు. రైల్వే ఆస్తి వుంది కాబట్టి, కాపలాకు తాము అక్కడ వున్నామన్నారు. తరువాత విజయవాడ పట్టణ డి. ఎస్. పి. పట్టణ శాంతి భద్రతలు ఎస్ స్పెక్టరు కూడా అక్కడికి వచ్చి పరిస్థితిని పరిశీలించారు.

అక్కడి నివాసం వుంటున్న కొందరు యువకులు ఫిర్యాదు ఇచ్చారు ఇటీవల ఆంజనేయస్వామి మెడలో సుమారు 2 వేల రూపాయల నగలు కూడా వున్నాయనీ అవి కూడా కనిపించటం లేదని పేర్కొన్నారు.

కాలనీ వాస్తవ్యులు నేడు భజనచేసుకుంటూ ఉరేగింపుతో వెళ్లి రైల్వే డి. ఎస్. కు, అక్కడ పనిచేస్తున్న రాష్ట్ర అధికారి ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిని కలుసుకున్నారు.

తెలంగాణసమస్యపై కేంద్రం వైఖరి

ఐక్యసంఘటన సమావేశంలో శ్రీ పి.బి.రాజు వివరణ:ఎన్నికల సిద్ధంకావాలనిహెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 13 : తెలంగాణా సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని సాధించడానికి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కుతూహాల పడుతున్నప్పటికీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కాదని, ఒకడుగు ముందుకు వేసే అవకాశం కనిపించడం లేదని, అందువలన ఒక వంక రాష్ట్ర కేంద్రప్రభుత్వాలతో రాయబారాలు సాగిస్తూ మరోకవంక వచ్చే ఎన్నికలకు సిద్ధం కావడమే ఇప్పటి కర్తవ్యమని, తెలంగాణా ఐక్య సంఘటన అధ్యక్షులు శ్రీ వల్లూరి బసవరాజుఐక్య సంఘటన సమావేశంలో నిన్న మాట్లాడుతూ చెప్పినట్లుగా అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

శ్రీ బసవరాజు వర్తమాన రాజకీయపరిస్థితులను గూర్చి సభ్యులకు తెలియ జేశారట. పార్లమెంటులోని అధిక సంఖ్యాక సభ్యులు మధ్యంతర ఎన్నికలకు సుముఖంగా లేరని ప్రధాన మంత్రి కూడా ఇదమిద్ధమనిఒక నిర్ణయానికి వచ్చినట్లు లేదని కూడా ఆయన చెప్పినట్లు తెలుస్తున్నది.

వచ్చే ఎన్నికలలో ప్రజాసమితి ఐక్య సంఘటన కలిసి అభ్యర్థులను పెట్టి ఎన్నికలకు పోటీ చేసి వీలయినన్ని స్థానాలు సాధించడానికి కృషి చేయాలని ఆయన అభిప్రాయంగా తెలుస్తున్నది.

తెలంగాణా ఐక్య సంఘటన పార్లమెంటరీ శాఖగాను, ప్రజాసమితి ప్రజల మధ్య పనిచేసే వ్యవస్థగాను, కార్యక్రమం నడుపుకోవాలని, ఆయన అన్నారట. ఈ రెండు వ్యవస్థలను సమన్వయం చేసి, భవిష్యత్తు కార్య విధానాన్ని రూపొందించడానికి ఒక సంఘాన్ని కూడా నియమించినట్లు తెలుస్తున్నది.

శాసన సభలోని ఐక్య సంఘటన నాయకుడు శ్రీ నూకల రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రికి తమకు మధ్య జరిగిన సంభాషణలను గూర్చి సభ్యులకు నివేదించారు. అయితే సభ్యులు కొన్ని పత్రికలలో సంభాషణలను గూర్చి వచ్చిన వర్తమానముల ఆధారంగా ప్రతిపక్ష నాయకుని విమర్శించినట్లు కూడా అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

శ్రీ రాజు నేడు ఢిల్లీ వెడుతున్నారు. ఈ నెల 20వ తేదీన మళ్లీ తిరిగి వస్తారు.

—:o—

గుప్త స్వామ్యం తెచ్చిన అనర్థ

పై లట్ల సమే మసానీ

పేలవచ్చు తెదిలు: స్వామ్యా చేస్తున్న రోడ్ ఇండి సట్టియిన్ రోడ్ పార్టీ

నేడు ఇక్కడ విమాన యానాలు పై లట్ల సమ్మె వ్యక్తం చేశారు. ఈ విధమైన రాహిత్యాన్ని సహించే వీలు లేదు ఆయన అన్నారు.

విమానయానాలు రద్దు ఇక్కడ జరుగుతున్న రాష్ట్ర స్థాయి మహాసభకు శ్రీ పి. రాజగోపాలాచారి వీలూమోడి, ఒరిస్సా ముఖ్యమంత్రి కాలేకపోయారు.

కాంగ్రెస అధ్యక్ష పదవి ఇక కొనసాగేది లేదు

నిజలింగప్ప స్పష్టీకరణ

బెంగుళూరు, డిసెంబరు 13: రెండు సారి పార్టీ అధ్యక్ష పదవిలో కొనసాగడం తమకు ఇష్టం లేదనీ సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు ఇక్కడ అన్నారు.

శాసన సభకు గాని, పార్లమెంటుకు జరిగే ఎన్నికలలో తాము పోటీ చేయవలసి అయితే దేశంలో ప్రజాస్వామ్యానికి భద్రత ఏర్పడిందన్న విశ్వాసం కలిగేవరకు పని కార్యకర్తగా కొనసాగుతానని కూడా ఆయన పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

అస్ట్రేలియాచే 6 కి 355 పరుగులు

సెంట్ పెంబర్ 13 : ఇక్కడ ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న రెండవ క్రికెట్‌పోటీలో నేడు మూడవరోజున ఆట ముగిసేవేళకు ఆస్ట్రేలియా జట్టు 6 వికెట్ల నష్టానికి 355 పరుగులుచేసింది.

రామకృష్ణ ఫైనాన్సు కార్పొరేషన్

స్టోన్ హౌసుపేట — నెల్లూరు-2.

రిజిస్ట్రేషన్ నెం. 2467 * ఫోన్ నెం. 1011

ఆర్యా !

మా కార్పొరేషన్ R. S. B. (రామకృష్ణ సూపర్ బెనిఫిట్) స్కీములో 1500 మంది సభ్యులు చేరి మాకు సహకరించినందులకు వారికి మా కృతజ్ఞతలు అందచేయుచున్నాము.

మా స్కీము యొక్క ప్రథమ డ్రా 16—12—70 తేది ఉదయం 9—30 గంటలకు నెల్లూరు స్టోన్‌హౌసుపేటలోని పెన్నాల వీధియందలి శ్రీ పాండురంగ అన్నదాన సమాజములో పాల్గొనగల సభ్యులు ఎదుట నెల్లూరు మునిసి

తరవ సబ్ జడ్జి కోర్టులో
అప్పీలు నెం. 41/68
వాది: ది తెలుగు చిట్టీ కంపెనీ తరపున సెక్రటరీ కే. జాన్.
ప్రతివాది: ముల్లా రసూల్ సాబు.

ఈ నెంబరు వాది నీపై నమూ, ఇతర ప్రతివాదులపై నమా దావా దాఖలా అన్డి స్వాధీన ముచకుమ్ము, లెఖ సంబాయిషీకిని దావా చేసినాము. నీకు ఏవైనా ఆక్షేపణలు వున్నయెడల నీవు 16-12-70 తేది హాజరై తెలుపుకోగలవు. ఎ. సత్యానారావు,
వాది తరపు అడ్వకేటు, కడప.

తరవ మునిసిపాలిటీ
మెండరు నోటీసు

కడప మునిసిపాలిటీ పరిధిలో క్రింద కనుబరచిన నీటి సరఫరా పనులు నిర్వర్తించు నిమిత్తము, నమోదు కాబడిన కంట్రాక్టరుల వద్ద నుండి సీలువేసిన మెండర్లు సెక్రటరీ కాని లేదా వారిచే అధికారము పొందబడిన వారిచేగాని తేది 31—12—70 వ సాయంకాలము 4 గంటలవరకు మున్సిపల్ ఆఫీసు నందు వీసికోబడును. అదేరోజు సాయంకాలం 4—30 గంటలకు కంట్రాక్టరులు లేదా వారికి అధికారము పొందబడిన వారియెదుట తెరువబడును.

పై పనికి సంబంధించిన షెడ్యూలు రు. 3/—లు మున్సిపల్ ట్రెజరీయందు చెల్లించి తేది 23—12—70 నుండి 28—12—70 వరకు ఆఫీసు పనివేళలు వేళలయందు పొందదగును.

వ.నెం.	పని పేరు	ధరావతు
1.	మహాదేవ వార్డునందు నీటి సరఫరా పైపులు 4" మరియు 5" A.C. ప్రెజర్ పైపులు వేయుట.	రు. 361/-

[సం] S. R. ఆంజనేయశర్మ,
మున్సిపల్ శక్రటరీ.

తరవ మునిసిపాలిటీ
మెండరు నోటీసు

కడప మునిసిపాలిటీ పరిధిలో క్రింద కనుబరచిన నీటి సరఫరా పనులు నిర్వర్తించు నిమిత్తము, నమోదు కాబడిన కంట్రాక్టరుల వద్ద నుండి సీలువేసిన మెండర్లు సెక్రటరీ కాని లేదా వారిచే అధికారము పొందబడిన వారిచేగాని తేది 31—12—70 వ సాయంకాలము 4 గంటలవరకు మున్సిపల్ ఆఫీసు నందు వీసికోబడును. అదేరోజు సాయంకాలం 4—30 గంటలకు కంట్రాక్టరులు లేదా వారికి అధికారము పొందబడిన వారియెదుట తెరువబడును.

పై పనికి సంబంధించిన షెడ్యూలు రు. 3/—లు మున్సిపల్ ట్రెజరీయందు చెల్లించి తేది 23—12—70 నుండి 28—12—70 వరకు ఆఫీసు పనివేళలు వేళలయందు పొందదగును.

వ.నెం.	పని పేరు	ధరావతు
1.	మహాదేవ వార్డునందు నీటి సరఫరా పైపులు 4" మరియు 5" A.C. ప్రెజర్ పైపులు వేయుట.	రు. 361/-

[సం] S. R. ఆంజనేయశర్మ,
మున్సిపల్ శక్రటరీ.

ప్రకటన

కొబ్బరి మొక్కలు

3000 మేలు జాతి కొబ్బరి రసికుంచము మూసు కొబ్బరి మొక్కలు అమ్మకమునకు సిద్ధముగా వున్నవి.

కలిదిండి తిరుపతిరాజు, డయరీ ఫారము రాయుసేటు, నర్సాపురం వ. గో. జిల్లా.

రు.2750000 గెలవండి!

రాజస్థాన్ 1వ ప్రైజు ... 1000000
హర్యానా 1వ ప్రైజు ... 1000000
ఉత్తరప్రదేశ్ ... 750000

అన్ని రాష్ట్రములు లాటరీ టిక్కెట్లు మా వద్ద లభించును.

ఒక టిక్కెట్ రు. 1/ పోస్టేజి ఆదనం. అన్ని రాష్ట్రముల 25 టిక్కెట్లు సెట్టు ఖరీదు రు. 35 పోస్టేజి ఉచితం.

ఎం.ఒ. పోస్టల్ ఆర్డరు పంపండి.

PRAMILA AGENCY
All States Authorised Lottery Dealers,
4, Kuppu Muttu Mudali St.,
Triplicane, Madras-5,

అమ్మకము

సోపు కంపెనీ నడిపించుటకు కావలసిన అన్ని రకములైన సామానులు మా వద్ద సెట్టుగా లభించును. వివరములకు వెంటనే వ్రాయండి. కె. అరుణాచలం,
61, బజార్ రోడ్డు, మద్రాసు—14.

మద్రాసీ స్మాల్ కాజ కోర్టు
S. C. No 4602/1970

వాది: టి. బి. కే. గుప్త
ప్రతివాదులు: బోగాది సూర్యారావు, బోగాది సీతారామమ్మ

ప్రతివాది నుండి రు. 890-66 లను వడ్డీ ఖర్చులతోపాటు రాబట్టు కొనుటకై వాది దాఖలు చేసిన పై దావా, IV వ జడ్జి వద్ద ఆఖరు తీర్మాను నిమిత్తం తేది 22-12-1970 నాటికి వాయిదా వేయబడియున్నది. సి. పిచ్చయ్య
వాది తరపు అడ్వకేటు, మద్రాసు.

దక్షిణ మధ్య రైల్వే

మెండరు నోటీసు నెం. 18/1970 తేది 10.12.70

క్రింద తెలియపర్చిన పనులకు సీలువేసిన మెండర్లను 19—1—1971 సా. ఈ క్రింది సంతకపుదారునికే కోరబడుచున్నవి.

శీర్షిక.

వస్తువు యొక్క వివరము	సమారు విలు	ధరావతు
మధ్యతరగతి వారికై తిరుపతి—పాకాల మధ్య రైలు మార్గంలో మెరుపువై క్షణములో గూడెం యార్డులో మా గుండెలో కన్నీటి కొలను, బాలిస్క సరఫరా, పొంగి పారలి లోపల ఘనీకలు, గూడ్సు షెడ్డు, కడ కన్నీటి బిందు వొకుము, పార్శిల్ ఆఫీసు, అది నీ ఆత్మశాంతికై. నీటి సరఫరా, డ్రైనేజి ముప్పది ఏళ్లకు.	5,25,000	10,500

మెండర్లు క్రింది సంతకపుదారునినుండి పొందిన పర్చిత ఫారములలో దాఖలు చేయబడును. మెండరు ఫారములను పెట్టు ఒకటికి రు. 20—00 వంతున చెల్లించి 1—1971 సా. 3 గంటల వరకు స్వయంగాను, పెట్టు ఒకటికి రు. 25—00 చెల్లించి 8—1—1971 వరకు పోస్టు ద్వారాను పొందవచ్చును. మెండరు ఫారములు చీఫ్ క్యాషియర్, దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్, లేదా డివిజనల్ పే మాస్టరు, దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్ / సోలాపూర్ / విజయవాడ / గుంటూరు లేదా దక్షిణ మధ్య రైల్వేపిది ఏస్టేషనుమాస్టరుకైనను చెల్లించి, రశీదును మెండరు ఫారముల కొరకు పంపించి వ్యర్థనకు జతపర్చవలెను. ఈ ఆఫీసులో సరాసరి ఎట్టి పేమెంట్లు స్వీకరించరు. ఈ డబ్బును తిరిగి యివ్వరు.

ధరావతు డబ్బును 18—1—1971 తేది మ. 2 గంటలలోగా చెల్లించవలెను. మెండర్లు 19—1—1971న మ. 3—30 గంటలకు ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో తెరిచెదరు.

చీఫ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్
సికింద్రాబాద్.

Pub 332/70—71

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ

మెండరు నోటీసు

Proceedings No. SE/LSP/SO / TSP/1998M/70 dt 4—12—70

దిగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టుకు సంబంధించిన లూప్ దిగువ నుదుపారించిన పనికిగాను సీలువేసిన మెండర్లు రిజిస్టరు చేయబడినటువంటి కంట్రాక్టర్లమండి, డామ్ కన్‌స్ట్రక్షన్ సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీయరు, మోతుగూడెం పోస్టు (వయా) సీలేరు, పై జాగుజి , గారికి 5—1—1971 తేది సాయంకాలము గం. 3—00 లకు లోగా అందునట్లుగా పంపగోరడమైనది.

వరుస నెంబరు	పని యొక్క వివరము :	అంచనా కంట్రాక్టు విలువ	ధరావతు మొత్తము	మెండరు షెడ్యూలు ఖరీదు	పనిప్రారంభ తేదీ	మెండరు షెడ్యూలు కొరకు పర్శిత ఫారాలు తీసుకొనుటకు ఆఖరు తేదీ	మెండరు షెడ్యూలు దిగువన పేర్కొన్న చోట	మెండరు షెడ్యూలు తెరువు తేదీ	మెండరు తీసికొనుటకు ఆఖరు తేదీ	కంట్రాక్టు పద్ధతి
హెచ్.టి. స్టీలు ప్లేటులు High tensile Steel Plates) విశాఖపట్టణం పోర్టు యార్డునుండి సీలేరు ప్రాజెక్టులో ఉన్న షెడ్ స్టాకులు తయారుచేయు స్థలమునకు చేర్చుటకుగాను—	1,70,000	4,250	5—15	అయిదు నెలలు	30—12—70	21—12—70నుండి 5—1—1971	6—1—71	3	2

మెండరు ది. 6—1—1971 మధ్యాహ్నము గం. 4—00 ల నుండి హాజరుకాబడిన మెండరుదార్లు లేక వారి అనుమతి పొందిన ఏజెంట్లు సమక్షమున తెరువబడును. మెండరు షెడ్యూలు, స్పెసిఫికేషన్లు ఆయా తేదీలయందు డామ్ కన్‌స్ట్రక్షన్ సూపరింటెండింగ్ ఇంజనీయరువారి కార్యాలయములందు పనిచేయు దినములలో అభిలషితపూర్వకమైన దరఖాస్తు యిచ్చి పొందవచ్చును.

మెండరు స్పెసిఫికేషను ఖరీదు నర్పితపట్టుం స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియాలో చెల్లించబడునట్లుగా దిగువసీలేరు ప్రాజెక్టు ఎకవుంట్స్ ఆఫీసరుగారి పేర డిమాండు డ్రాఫ్టు తీసుకుని, మెండరు షెడ్యూలులకు వంపే దరఖాస్తుతో జతపరచి పంపవలెను. లేదా దిగువ సీలేరు ప్రాజెక్టు ఎకవుంట్సు ఆఫీసరువారి కార్యాలయము, మోతుగూడెంలో మెండరు షెడ్యూలు ఖరీదు, నగదు రూపములో చెల్లించి, ఆ నగదు రశీదును దరఖాస్తుతో జతపరచి పంపవలెను.

మెండరు స్పెసిఫికేషను కొరకు పంపించు దరఖాస్తులు, పై నుదహరించిన తేదీలోగా, డిమాండు డ్రాఫ్టు కాని, డబ్బు చెల్లించిన రశీదుగాని, జతపరచి పంపని పక్షమున అట్టి దరఖాస్తులు స్వీకరించబడవు. మెండరు షెడ్యూలు ఖరీదు నిమిత్తము మని అర్డర్లు కాని, చెక్కులు కాని పోస్టలు అర్డర్లుగాని అంగీకరించబడవు.

ఒక దఫా చెల్లించిన మెండరు షెడ్యూళ్ల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను తిరిగి వాపసు యివ్వబడదు. మెండరు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పంపమని అడిగిన సందర్భములలో మెండరు షెడ్యూలు, దరఖాస్తుదారులకు సకాలములో అందనిచో, దానికి డిపార్టుమెంటు బాధ్యతకాదు.

ఇంకను ఎట్టి వివరములు కావలసినను సూపరింటెండెంట్ ఇంజనీయరు, డామ్ కన్‌స్ట్రక్షన్ సర్కిలు, దిగువ సీలేరు, మోతుగూడెం (వయా) సీలేరు, విశాఖపట్నంజిల్లా వారి కార్యాలయమునుండి పొందవచ్చును.

డామ్ కన్‌స్ట్రక్షన్ సర్కిలు,
దిగువసీలేరు ప్రాజెక్టు, మోతుగూడెం.

(సం.) కె. మునిలయ్య
సూపరింటెండింగ్ ఇంజనీయరు,

ఓడమీద ప్రదాన నావికుని ఆత్మహత్య

మద్రాసు, డిసెంబర్ 13 : అమెరికా నుంచి గోధుమలను కొనుగోలు తెచ్చిన నౌక కాన్‌స్టిట్యూషన్ స్టేట్ అనేదాని కాప్టన్ ఆత్మహత్య చేసుకున్నాడు.

ఈ నౌక కాప్టన్ పేరు జాన్ జె. లాఫ్లిన్. వయస్సు 48 సంవత్సరాలు. మద్రాసు రేవు వెలుపల లంగరు వేసుకుని ఉన్న యీ నౌకపై శయన అత్మహత్య చేసుకున్నాడు.

పార్టు ఆఫ్ ప్రతినిధి ఒకరు చెప్పిన దానిని బట్టి యీ నావికుని జేబులో ఉత్తరం ఒకటి దొరికింది. తాను తన జీవితాన్ని యాన్ని ముగించుకున్నానని మాత్రమే అందులో వ్రాసి ఉన్నది.

అమ్మకము

సెంట్రల్ పి.డబ్ల్యు.డి.డి వెజాగ్
నోటీసు

ఈ క్రింద తెలియ పర్చిన పనులకు భారత ప్రెసిడెంటు తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెజాగ్ సెంట్రల్ డివిజన్, సెంట్రల్ పి.డబ్ల్యు.డి, 6—5—4 వాల్టర్ అప్ అండ్ లాండ్స్, విశాఖపట్నం—3 వారు నీలు పేసిన ఒటం రేటు కంపోజిట్ టెండర్లను కోరుచున్నారు.

1) భవనముల పని.

2) ఇంటర్నల్ వాటర్ సప్లయి అండ్ శానిటరీ ఇన్‌స్టలేషన్స్.

టెండర్లను పి. పి. డబ్ల్యు డి చే గుర్తింపబడి అర్హతగలకంట్రాక్టర్లనుండియు మరియు ఎం. ఇ. ఎస్. రైట్సన్, రాష్ట్ర పి. డబ్ల్యు.డి లలో తమ తరగతులలో రిజిస్టరైన కంట్రాక్టర్లనుండి 2 జనవరి 1971 సా. 3 వరకు కోరబడుచున్నవి.

విశాఖ పట్నం వద్ద భారత్ హెవీ ప్లేట్ అండ్ వెజల్స్ లిమిటెడ్ టవున్‌షిప్ మొదటి దశ నిర్మాణము: నడిపాడ్: పది పడకలుగల హాస్పిటల్ భవనము నిర్మాణము— ఇంటర్నల్ వాటర్‌సప్లయి శానిటరి ఇన్‌స్టలేషన్స్‌తోసహా స్కెచ్ I

అంచనా విలువ రు. : 2,27,445

వివరణ:—

1. భవనముపార్ రు. 1,91,560
2. ఇంటర్నల్ వాటర్ సప్లయి, శానిటరిఇన్‌స్టలేషన్స్‌వగైరా రు.35,885

ధరావతు రు. 5,686

టెండర్లు అదే రోజు సా. 3.30 గంటకు తెరచెదరు. ధరావతుడబ్బును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిట్ చేసి దాని నాలు టెండర్లకు జతపర్చవలెను. టెండర్లు ఫారములను, నిబంధనలను 31—12—70 వరకు అన్ని పని రోజులలోనూ సా. 5 గం. వరకు రు. 15.00 (పదిహేను రూపాయలు మాత్రము) చెల్లించి పై పేర్కొన్న కార్యాలయంలో పొందవచ్చును.

పై తెలిపిన విధంగా ధరావతు చెల్లించని కంట్రాక్టర్ల యొక్క టెండర్లు నిరాకరించబడును.

టర్కీ నాయకులకు సైన్యం హెచ్చరిక

దేశంలో రాజకీయ, ఆర్థిక, సాంఘిక కల్లోల పరిస్థితులపై అసంతృప్తి

అంకారా, డిసెంబర్ 13 : దేశంలో రాజకీయ సాంఘిక ఆర్థిక పరిస్థితులను అదే సమయంగా అల్లకల్లోలం చేయబూన్చి వెంటనే నివారించుకొనకపోయినట్లయి ఫలితాలు అనుభవించవలసి ఉంటుందని విచ్చ టర్కీ సైనిక దళాలు దేశంలోని అత్యున్నత స్థాయి నాయకులందర్నీ హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

సమాచార సైన్యాధిపతి అయిన జనరల్ మెమ్హిన్‌సాబ్‌టూర్ టర్కీ అధ్యక్షుడు సీదెడెంట్ సునాయకు ఒక సందేశపత్రం పంపుతూ సైనిక దళాలలోని ఉన్నత వర్గాలవారు పార్లమెంటు యిటీవల మరి స్వతంత్రంగా ఉంటున్నట్లు భావిస్తున్నారని వారిలో అసంతృప్తి నిరాశావాదం తీవ్రతరమవుతున్నాయని తెలియజేశారని టర్కీ వార్తాసంస్థకు తెలిపారు.

ఈ సందేశపత్రంలో సైన్యాధిపతి టర్కీ ప్రధానిపైకూడా ఆరోపణలు చేశారు. దేశంలోని రాజకీయ అల్లకల్లోల పరిస్థితిని యిటీవల జరిగిన జాతీయ భద్రతా సమావేశంలో చర్చించనివ్వనందు అకు ప్రధానిపై విరసన వ్యక్తం చేయుటం జరిగింది.

అయితే ఈ విజ్ఞప్తి పత్రం యొక్క పూర్తి పాఠాన్ని పత్రికలకు విడుదల చేయుటం జరుగలేదు.

హైదరాబాద్ విద్యుత్ సర్దుబాటు

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, డిసెంబరు 13: 1968 సంవత్సరం అక్టోబరు 12వ తేదీన మూసివేసిన సమయానికి హైదరాబాద్‌లోని ప్రభుత్వోద్యోగుల విద్యుత్ సహకార శాఖకు 17,16,312 రూపాయలు నష్టం వచ్చినట్లు శాసన సభలో శ్రీయుతులు పి.రాజగోపాలనాయుడు, కె. రోశయ్యలు వేసిన ప్రశ్నలకు సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తెలియజేశారు. 1967 జూన్ 3 వతేదీకి యీ శాఖకు 20,62,554 రూపాయలు నష్టం వచ్చినట్లు ఆయన తెలిపారు.

1969 మార్చి 13వ తేదీన మూసివేసిన నాటికి గ్రేటర్ హైదరాబాద్ సినిమాలు పరులు విక్రయశాఖకు 12,19,28 రూపాయలు నష్టం వచ్చినట్లు, 197 జూన్ 30వ తేదీన 14,92,413 రూపాయలు నష్టం వచ్చినట్లు తెలియజేశారు. స్టేట్ బ్యాంకు ప్రభుత్వం హామీ పుచ్చుకుని ముఖ్యమంత్రి తెలియజేశారు.

తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు

శ్రీ మల్లి ఖార్జున్ స్పష్టీకరణ

హైదరాబాదు, డిసెంబరు 13:—తెలంగాణా నాయకులతో ముఖ్యమంత్రి సమావేశం జరుపుతారన్న అంశంపై ఒక పత్రికా ప్రకటన గానిస్తూ తెలంగాణా రాష్ట్రం మినహా తెలంగాణా ప్రజలకు మరి ఏది సంతృప్తి పరచజాలదని, తెలంగాణా విద్యార్థి సంఘటన అధ్యక్షుడు శ్రీ మల్లి కార్జున్ పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలన్నది బేరసారాలకు సంబంధించినది కాదన్నారు.

ఉభయ ప్రాంతాల ప్రయోజనాల దృష్ట్యా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముఖ్యమంత్రి సూచన చేయాలని కోరారు. 1972 ఎన్నికలలో తెలంగాణాలో నూటికి నూరు స్థానాలు గెల్చుకొన గలమని తద్వారా పేర్పాటుకు మార్గం ఏర్పడ గలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్త పరచారు.

ప్రజలు ప్రత్యేకించి విద్యార్థులు సమైక్యంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధన కోసం ఏ ఉద్యమానికయినా సంసిద్ధంగా ఉండాలన్నారు.

బస్సుతో మోటారు సైకిలు ఢీ

ఇద్దరి మృతి

హైదరాబాద్, డిసెంబరు 13 : చిత్తూరు జిల్లా, మదనపల్లి తాలూకాలో అంబల్లపల్లి సమీపాన గత మంగళవారంనాడు ఒక మోటారు సైకిల్ ఒక బస్సును ఢీ కొట్టి ఎదితంగా మోటారు సైకిల్ నడుపుతున్న రోడ్డు, భవనాలు శాఖ సెక్షన్ ఆఫీసర్ శ్రీ ఎమ్. శ్రీనివాస రెడ్డి అక్కడికక్కడే మరణించారని మదనపల్లి నుంచి అందిన సమాచారం తెల్పుతోంది.

శ్రీ శ్రీనివాసరెడ్డి నాయుల్పాడులో ఉద్యోగం చేస్తున్నారు. రోడ్డు పని చేస్తున్న కార్మికులకు జీతాలు ఇచ్చేందుకు, శ్రీ సి. రామనాథరెడ్డి అనే మరొక వ్యక్తితో కలిసి ఆయనమోటారు సైకిల్ పీడ వెడుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. శ్రీ రామనాథరెడ్డి కూడా తీవ్రంగా గాయపడ్డారు. ఆ తరువాత ఆయన మదనపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చనిపోయారు.

శ్రీ శ్రీనివాసరెడ్డి ఇటీవలనే వాయల్పాడులో ఉద్యోగంలో చేరారు. ఆయన నెల్లూరు జిల్లాలోని నాయుడుపేట సమీపానగల ఎమ్ గుంట పాలెంకి చెందిన వారు.

యువజన సేవల శాఖ నిర్వహణ

కేంద్ర ఉపమంత్రి కిస్కూకు అప్పగింత

న్యూఢిల్లీ, డిసెంబరు 13: విద్యాశాఖ ఉపమంత్రిగా ఉన్న ప్రొఫెసర్ ఎ. కె. కిస్కూ యువజన సేవా విషయాల యువజనులకు సంబంధించిన జాతీయ సలహా మండలి ఉపాధ్యక్షులుగాను ఉంటారని కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ వి. కె. ఆర్. వి. రావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ సలహా మండలికి డా: రావు నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

యువజన సంక్షేమ సంస్థలకు గుర్తింపు లభించజేసేటప్పుడు వాటికి విదేశీ ద్రవ్యం అందడంలేదన్న విషయం ధృవపరచుకోవాలని, రాజకీయ పార్టీలతోనుబంధాలు ఉన్న సంస్థలకు కూడా గుర్తింపు లభించి జేయరాదని అయన అన్నారు.

రాయలసీమ గ్రామంలో అధిక రాలుబడి

హైదరాబాద్, డిసెంబర్ 13 : అనంతపురంజిల్లా రాయదుర్గం బ్లాకులోని గొల్లపల్లిలో శ్రీ సత్యవాదయిలరెడ్డి ఎకరం నేలలో 1180 కేజీల జయ ధాన్యాన్ని పండించారు.

పైరుకు జిల్లా వ్యవసాయ అధికారి సలహాలతో మరమ్మతులు చేశారు. ఇది జిల్లాలో అధిక రాలుబడిగా పేర్కొంటున్నారు.

భారత్, రష్యాల మధ్య వాణిజ్యం

కొత్త ఒప్పందంపై నేడే చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 : 1971 నుంచి 1975 సంవత్సరం దాకా అమలులో ఉండగల ఒక వాణిజ్య ఒప్పందం చేసుకొనే టందుకు నిన్న నిక్కడికి మాస్కోనుంచి రష్యన్ వాణిజ్య ప్రతినిధివర్గం ఒకటి వచ్చింది.

చర్చలు వివరి దశ జరుగవలసి ఉన్నది. సోమవారంనుంచి ప్రారంభమవుతాయి. రష్యన్ ప్రతినిధ్యానికి శ్రీ సి. పిర్యేవ్ నాయకత్వం వహిస్తున్నారు.

ఈ చర్చల అనంతరం సంతకాలు జరిగే ఒప్పందం భారత్, రష్యాల మధ్య జరిగే సుదీర్ఘ ఒప్పందాలలో నాలుగవది 1953 నుంచి 5 సంవత్సరాల కొకసారి యిటువంటి ఒప్పందాలు జరుగుతున్నాయి. అప్పటినుంచి భారత్, రష్యా దేశాల మధ్య వ్యాపారం పెరుగుతున్నది. భారతదేశంలో పెద్ద ప్రమాణంలో వ్యాపారం గల దేశాలలో రష్యా దేశం రెండవది.

—:o:—

లూనోఖోడ - 1 విన్యాసాలు

టాస్ ప్రకటన

మాస్కో, డిసెంబర్ 13 : రష్యా చంద్రుని పైకి ప్రయోగించి ఉంచిన 'లూనోఖోడ్—1' శకటం వర్షా సముద్ర ప్రాంతంలో 98మీటర్ల దూరం సంచరించి అనేక సమాచార విశేషాలను సేకరించింది.

3,840,00 మైళ్ల దూరం నుంచి శాస్త్రజ్ఞులు ఈ శకటాన్ని నడుపుతున్నారు. చంద్రునిపై సూర్యుని వేడిమి కిరణాలు ప్రసరిస్తున్నప్పుడు, లూనోఖోడ్—1 అనేక చిత్రాలను తీసి పంపుతున్నట్లు టాస్ వెల్లడించింది.

చీకటి వేళలో 'లూనా—17' యీ లూనోఖోడ్ శకటాన్ని చంద్రునిపై విడిచింది. ఈ శకటం 14 రోజులు చంద్ర మండలంలో పికిటిలో ఆపరిమితమైన చలిలో గడిసి తిరిగి భువికి చేరుతుంది.

గ్రామీణ ప్రాంతాలలో వృత్తి ఆధారంగా విద్యా విధానం

లయన్స్ ప్రాంతీయ మహాసభలో సూచన

విజయవాడ, డిసెంబరు 13:—ఈరోజు యిక్కడ గ్రామీణ లయన్సు క్లబ్ అధ్యక్షుడు హోటల్ నటరాజలో, నిర్వహించబడినలయన్స్ ప్రాంతీయ మహాసభ సందర్భంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆదర్శ విద్యా విధానము అన్న అంశంపైన జరిగిన గోష్ఠిలో పలువురు ప్రముఖులు నేటి విద్యా విధానాన్ని తీవ్రంగా విమర్శించారు. వృత్తిని ఆధారంగా చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లో విద్యా విధానం రూపొందించాలి అని వారు సూచించారు.

ఈ ప్రాంతీయ మహాసభకు డిప్యూటీ డిస్ట్రిక్టు గవర్నరు శ్రీ మద్ది రంగనాథశాయి అధ్యక్షత వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి విద్యా గోష్ఠిని ప్రారంభించారు. శ్రీయుతులు కె. వి. గోపాలస్వామి, వి. నారాయణరావు, ఎ. ఎస్. గోవర్ధన్, పి. ఎల్. నారాయణరావు, కె. నారాయణస్వామి గారలు యీ గోష్ఠిలో పాల్గొన్నారు.

కె. సీతారామన్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రముఖ ప్రతినిధులను వేదిక పీఠికి ఆహ్వానించారు. గ్రామీణ లయన్సు క్లబ్ కార్యదర్శి శ్రీ రమేష్‌కుమార్ డిప్యూటీడిస్ట్రిక్టు గవర్నరుకు పుష్పగుచ్ఛం అందించారు.

కృష్ణా, గుంటూరు, ఒంగోలు, చిత్తూరు జిల్లాల లయన్సు క్లబ్ ప్రతినిధులు యీ మహాసభకు హాజరైనారు.

సభాధ్యక్షులు శ్రీ రంగనాథశాయి ప్రసంగిస్తూ నిరక్షరాస్యులైన తల్లి తండ్రులుండటం దేశానికి అనర్థదాయకం అని లయన్సు క్లబ్‌లు గుర్తించి వయోజనుల అక్షరాస్యత ఉద్యమాలు ప్రారంభించటం జరిగిందన్నారు. పంచాయితీరాజ్ ప్రవేశించిన తరువాత తల్లి తండ్రులు విద్యయొక్క విలువ గ్రహించి తమ పిల్లలకు విరివిగా విద్య చెప్పిస్తున్నారన్నారు.

శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి తమ ప్రసంగంలో, నేడు విద్యయొక్క ప్రయోజనం బ్రతుకు వెరువు సంపాదనయే అన్నారు. ఈ దృష్ట్యాలో చూచినప్పుడు నేటి పట్టణాల విద్య నిష్ప్రయోజనమైనది, విఫలమైనదని అనక తప్పదన్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా యీ నిరర్థకతను తీసుకొని పోకుండా దీనికి వ్యతిరేకమైన విద్యావిధానాన్ని రూపొందించాలన్నారు.

శ్రీ కె. వి. గోపాలస్వామి తమ ప్రసంగంలో దేశంలో 75 విశ్వవిద్యాలయాలు, 4000 కళాశాలలు, 20 లక్షల కళాశాల విద్యార్థులున్నా విద్యావిధానం ఎందుకు విఫలమయిందో తెలుసుకునేందుకు ప్రయత్నమేమీ జరుగ లేదన్నారు. విద్యను కేవలం బస్తీ మయంచేయటం విద్యా విధానం విఫలం కావటానికి ప్రధాన కారణాలలో ఒకటి అని ఆయన స్పష్టం చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో ఒక గ్రామంలో రోజు రైతులకు ఒక గంటసేపు విద్య చెపుతారాని ఒక రైతు వర్ణించారని దానిపై తాము ఆలోచించ సాగామని రైతు జీవితంలో తాను చేసే పని యింకా బాగా చేసేందుకు పనికివచ్చే విజ్ఞానం అర్థించుకునే విద్య అవసర మవుతోందన్నారు. అందుకనే గ్రామీణ కళాశాలలు అవసరమన్నారు. కేవలం చదివినంత మాత్రాన సరిపోదన్నారు.

శ్రమపడి కృషి చేయ గలిగి సిద్ధంగా ఉన్న విద్యార్థులుంటే ఆటంటే కళాశాలను తాము నిర్వహించ గలమన్నారు. అయితే యిందుకు గొప్ప ప్రతిభావంత అధ్యాపకుల నుండే వస్తుందన్నారు. కొత్తది నేర్చుకోటానికి, కొత్త పద్ధతిని అలవాటు చేసుకోటానికి అంగీకరించరు. అధ్యాపకులు రాజకీయవేత్తలు కూడా అవుతున్నారని ఆరోపించారు. గ్రామీణ వ్యవసాయ విద్యా సంస్థలు అవసరం అన్నారు. సమ్మెలు, కాబులవల్ల ప్రయోజనంలేదు. అని ఆయన స్పష్టం చేశారు.

చంద్రగిరి సమితిలో అభివృద్ధి కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 13 : చంద్రగిరి పంచాయితీ సమితిలో 1970—71కి కమ్యూనికేషన్లు మెచ్చదగిన విధంగా ఖర్చుచేసిన కోసం రాయలసీమ అభివృద్ధి పథకం కింద రు. 250090 లు, గ్రామీణ ప్రాంత కార్యక్రమాలకు కేంద్ర ఆర్థిక సహాయంగా రు. 350000 లు మంజూరు చేశారు.

గ్రామీణ ప్రాంతాల పనులకు సంబంధించి తిరుపతిమండి కరకంబాడికి రేణిగుంట పవర్ స్టేషనుమండి పాసాయిడుపేటకు రెండు రోడ్డు పనులను చేబూనుతారు. రు. 130000 లు వ్యయం కాగలదని అంచనా. రు. 220000 లతో 15 మైనర్ ఖర్చేసేపనులు చేబూనుతారు.

రాయలసీమ అభివృద్ధి బోర్డు పథకం కింద రు. 19000 లతో నాలుగు రోడ్డు పనులు రు. 60 వేల వ్యయంతో ఎనిమిది మైనరు ఖర్చేసిన పనులు చేబూనుతారు.

భటో అస్వస్థత

కరాచి, డిసెంబరు 13 : పాకిస్తాను పీపుల్స్ పార్టీ నాయకుడు జుల్.ఎ. భుట్టో అనారోగ్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలి ఎన్నికలలో మన విజయాన్ని పాధించిన శ్రీ భుట్టో నిన్న నేడు గల అన్ని కార్యక్రమాలు అస్వస్థత కారణంగా రద్దు చేసుకున్నారు.

ప్రస్తుతం ఆయన కరాచికి 300 మైళ్ల దూరంలోనున్న లర్కానా అనే గ్రామంలో ఉన్నారు.

ఈ వారాంతంలో ఆయన తూర్పు పాకిస్తాను తుపానుపీడిత ప్రాంతాలలో పర్యటిస్తారు.

ఇరాన్ మంత్రి శ్రీ రౌహానీ

హైదరాబాద్, డిసెంబరు 13: ఇరాన్ విద్యుత్‌శాఖమంత్రి శ్రీ రవుహాని 14 వ తేదీన విమానంలో మద్రాసునుండి యిక్కడకు వస్తారు. 15 వ తేదీ ఉదయం బొంబాయి బయలుదేరి వెడతారు. ఇక్కడ వారు లేక్ వ్యూ అతిథి గృహంలో మకాం చేస్తారు.

రాజధానిలో 90గాలన దొంగసారా స్వాధీనం

హైదరాబాద్, డిసెంబరు13 : 11వ తేదీ తెల్లవారు రూమున దూల్‌పేట ప్రాంతంనుంచి ఒక వాహనంలో రవాణా అవుతున్న 90 గాలన్ల దొంగ సారాను పోలీసులు పట్టుకున్నారు.

తెలంగాణలో గ్రామీణ విద్యుదీకరణ పథకం

మూడు సంవత్సరాల కార్యక్రమం : ఉపసంఘం నివేదిక శాసనసభకు సమర్పణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 13:—దశవార్ష కార్యక్రమంలో పూర్తి చేయడానికి తెలంగాణాలో గ్రామీణ విద్యుదీకరణకు మూడు సంవత్సరాల పథకాన్ని రాష్ట్ర విద్యుత్‌బోర్డు రూపొందించాలని గ్రామీణ విద్యుదీకరణ అభివృద్ధికి సంబంధించిన ఉప సంఘం వారు సూచించారు.

1969—70 అదనపు నిధులకు సంబంధించిన గ్రామీణ విద్యుదీకరణ అభివృద్ధిపై ఉప సంఘం మూడవ నివేదికను తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు నిన్న శాసన సభకు సమర్పించారు.

నిరంతర దుర్భిక్షపీడిత

దేశంలో మతవిద్వేషం, దౌర్జన్య ధోరణులపై గట్టి చర్యలు

ప్రజలకు ప్రధాని ఇందిరాగాంధీ విజ్ఞప్తి: తాను బ్రతికున్నంతవరకు ప్రజాస్వామ్యాన్ని చావనివ్వబోనని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 13: దేశంలోని కొన్ని ప్రాంతాలలో ప్రబలివున్న మత విద్వేషం పైన, దౌర్జన్య ధోరణులపై దీటయిన తిరుగుబాటు యుద్ధాన్ని ప్రకటించవలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అఖిలభారత సాంప్రదాయిక్త వ్యతిరేక సంఘంవారు ఏర్పాటు చేసిన జాతీయ మత తత్వ వ్యతిరేక సదస్సుకు శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న పాయింకోలు ప్రారంభోత్సవం చేస్తూ, గత 20 సంవత్సరాలలోను శాస్త్రీయ, సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధి సాధనలో దేశం శీఘ్ర పురోగతిని సాధించినప్పటికీ, ఒక జాతిని శక్తివంతం చేయడానికి అవసరమైన సృజనాత్మక దృక్పథం, మానవత విలువలు అంత ప్రగతి చెందలేకపోయాయని అన్నారు.

భారత్‌లో ప్రజాస్వామ్యాన్ని దుర్బలం చేసే విధానాలు తాను అనుసరిస్తున్నట్లు నిందించడం కొంతమంది విమర్శకులకు ఫాషన్ అయిపోయింది అని ఆమె చెప్పారు.

తాను బ్రతికి ఉన్నంతకాలం, పరిపాలనా బాధ్యతలను తాను నిర్వహించినంతకాలం ప్రజాస్వామ్య సిద్ధాంతాలను, అందరూ సమానులే అన్న సిద్ధాంతాన్ని చావనివ్వబోనని హార్వర్డ్ యూనివర్సిటీ మధ్య ప్రధాని ప్రకటించారు.

దేశమంతటినుంచి దాదాపు 550 మంది ప్రతినిధులు మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సులో పాల్గొంటున్నట్లు శ్రీమతి మభ్రదాజోషి చెప్పారు.

—:o:—

ఢిల్లీలో ఎస్.ఎస్.పి కార్యకర్తల అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 13: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న పాయింకలాలు ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తున్నప్పుడు సభకు అంతరాయం కలుగ జేయడానికి ప్రయత్నించిన ఆర్నుగురు ఎస్. ఎస్. పి. కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. వాళ్లు మతతత్వ వ్యతిరేక జాతీయ సదస్సుకు శ్రీమతి గాంధీ ప్రారంభోత్సవంచేసే సమయంలో తేయ లోపుండగా 12 మంది ఎస్. ఎస్. పి. కార్యకర్తలు లేచి ఇందిరాగాంధి వెనక్కుపో, డాక్టర్ లోహియాజిందాబాద్ అని నినాదాలు చేశారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన ఉద్యోగ సాయం తగ్గింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 13: వైద్య శాస్త్రడిప్లమోలు గలవారికి ఉద్యోగావకాశాలు కల్పించటానికై కొన్నిరకాల సివిల్ అసిస్టెంటు సర్జన్ ఉద్యోగాలను 2వ తరగతి ఉద్యోగాలుగా తగ్గించి తక్కువ జీతాల స్కేళ్లను నిర్ణయించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

శాసన మండలిలో శ్రీ వి. రామారావు (జనసంఘ్) వేసిన ప్రశ్నకు సమాధానంగా వైద్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీంఅలీ అన్నారీ నిన్న పై విషయాన్ని తెలిపారు.

ఇంజనీరింగ్ శాఖ తాత్కాలిక వేస్త్రీలు

ప్రభుత్వానికి యూనియన్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 13: హైదరాబాద్‌నగర పాలక సంస్థలో పెండిన ఇంజనీరింగ్ విభాగంలో 5 నుంచి 25 సంవత్సరాల సర్వీసువున్న 43 మంది తాత్కాలిక వేస్త్రీలను సిటీ ఇంజనీరు పెర్మనెంటు 30వ తేదీలోపు చేశారు.

ఈ విషయం ఇంజనీరింగ్ ఉద్యోగులయూనియన్ ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

ఈ సమస్యలో జోక్యం చేసుకుని వ్యాజ్యం కలిగించ వలసిందిగా ప్రభుత్వానికి పైయూనియన్ వారు విజ్ఞప్తి చేశారు.

డిస్కస్ తాలో భారత్‌కు స్వర్ణపతకం

బాంగ్‌కాక్, డిసెంబరు 13: ఆసియా ఆటల పోటీలలో డిస్కస్ త్రోలో భారత్‌కు చెందిన ప్రవీణకుమార్ నిన్న 52.32 మీటర్ల దూరం విసిరి కొత్త ఆసియా రికార్డును నెలకొల్పాడు. దానితోపాటు ఆయన స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు.

బరోడా బ్యాంకు ఉద్యోగుల ఆందోళన విరమణ

బొంబాయి, డిసెంబరు 13: బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగ సమాఖ్యకు, బ్యాంకు యజమాన్యానికి మధ్య సంప్రతింపుల పునరుద్ధరణపై ఒప్పందం కుదిరిన దృష్ట్యా, ఈ బ్యాంకు ఉద్యోగులు తమ ఆందోళనను విరమించారు.

"నేనూ కామరాజ్ ఒకటే": రాజాజీ ప్రకటన

మద్రాసు, డిసెంబరు 13: ఇప్పటినుండి నేనూ, శ్రీ కామరాజ్ ఒకటేనని అనుకోండి అని స్వతంత్రపార్టీ వ్యవస్థాపకుడు రాజాజీ నిన్న తమిళనాడు స్వతంత్రపార్టీ రెండు రోజుల సమావేశానికి ఒక సందేశం పంపుతూ ప్రకటించారు. ఈ సమావేశం సేలంలో నిన్న ప్రారంభమైంది.

దేశం ఇప్పుడు ప్రమాద స్థితిలో ఉన్నది. ఈ బండిని మేమిరువురమూ కలసి లాగాలి అని తను సందేశంలో రాజాజీ పేర్కొన్నారు.

సమావేశానికి జయిస్తూ ఒక హెచ్చరిక చేస్తూ నాస్తికత్వం మోసంలో పడవలదనీ, దైవభక్తి లేకపోతే ఏ ప్రయత్నమూ ఫలప్రదం కాజాలదనీ అన్నారు.

సమావేశంలో రాజాజీ పాల్గొంటారని అనుకున్నారు. కాని ఆయన వెళ్లలేకపోయారు. సమావేశానికి పార్టీ అధ్యక్షుడు శ్రీ మసానీ ప్రారంభోత్సవం చేశారు.

కేంద్రోద్యోగులపై మద్య నిషేధం అమలు

కేంద్ర సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, డిసెంబరు 13: కేంద్రప్రభుత్వోద్యోగులపై మద్యనిషేధాన్ని అమలు జరపాలని కేంద్ర న్యాయ సమాజ శ్రేయస్సు శాఖ మంత్రి శ్రీ హనుమంతయ్య ఆధ్యక్షతన జరిగిన కేంద్ర మద్యనిషేధ సంఘం సిఫార్సు చేసింది.

ఇటీవలనే యీ సంఘాన్ని ఏర్పాటు చేశారు. కేంద్రోద్యోగులు మద్యం తాగరాదని నిషేధిస్తూ ఉద్యోగ నిబంధనలు మార్చాలని యీ సంఘం భావిస్తున్నది.

ప్రస్తుతం ఉన్న మందులు, సౌందర్య పోషక సాధనాల చట్టంలోనూ మందులు సౌందర్య సాధనాల తయారీ చట్టంలోనూ గల లోపాలను సవరించడానికి తగు సిఫారసులు చేయటానికై న్యాయమూర్తి టిక్‌చంద్, డా. సుశీలాసయ్యర్, శ్రీ మధురాదాస్‌మాథుర్ లతో ఒక సంఘాన్ని నియమించాలని యీ సంఘం నిర్ణయించింది.

—:o:—

పార్లమెంటు బయట ఆరోపణలు చేయండి

శిశిభూషణ్‌కు మొరార్జి పుత్రుని సవాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 13: లోక్‌సభలో శ్రీ మొరార్జీదేశాయ్ పై చేసిన ఆరోపణలను చేతనైతే సభ వెలుపల చేయవలసిందిగా శ్రీ మొరార్జీదేశాయ్ పుత్రుడు శ్రీ కాంతిలాల్ దేశాయ్ నిన్న పార్లమెంటు సభ్యుడు శ్రీ శశిభూషణ్‌ను సవాలు చేశారు. అలా సభవెలుపల ఆరోపణలు చేస్తే తాము యువి అబద్ధమని ఋజువు చేసి తమ నిర్దోషిత్వాన్ని ఋజువు చేసే చర్యలు తీసుకోగలమని శ్రీ కాంతిలాల్ దేశాయ్ ప్రకటించారు.

పార్లమెంటులో సభ్యులు చేసే ప్రకటనలు ఆరోపణలపై న్యాయరీత్యా చర్యలు తీసుకోవటానికి వీలులేదు కాని శ్రీ శశిభూషణ్ తమ ప్రకటనలను సభ వెలుపల చేస్తే అవి నిరాధారమని ఋజువు చేసేందుకు తాము న్యాయశాస్త్ర రీత్యా చర్యలు తీసుకుంటామని శ్రీ కాంతిలాల్ దేశాయ్ పేర్కొన్నారు.

విద్యావిధానంలో ఎక్కువగ మార్పులు

ఇంటర్మీడియెట్ విద్యా బిల్లుపై శాసనసభలో పలువురి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 13: రాష్ట్రంలో విద్యారంగంలో కష్టనష్టాలకి మార్పులను ప్రవేశపెట్టడంలో ప్రభుత్వం బుద్ధి నంచి లాభ నిరూపిస్తున్నదని నిన్న శాసన సభలో ఇంటర్మీడియెట్ విద్యా బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ అనేక మంది సభ్యులు పేర్కొన్నారు.

బిల్లు ద్వితీయ పఠనం పై చర్చను ప్రారంభిస్తూ శ్రీ టి. పిరంబవరావు ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలని కోరారు.

ఇంటర్మీడియట్ బోర్డుకు ఒక ఆకర్షక్ కవ్వుబిల్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీ వి. సి. కేశవరావు బిల్లులో పువ్వు రూపాలను సవరించాలని కోరారు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు మూడు విశ్వవిద్యాలయ ప్రాంతాలనుండి ముగ్గురు ప్రిన్సిపాళ్ళను నామినేట్ చేసే విధంగా బిల్లును సవరించాలన్నారు. ప్రజాహిత రంగంలో పని చేస్తున్నవారిని ఆరుగురిని ఈ బోర్డుకు వారు నేట్ చేసి అందులో ఒకరిని బోర్డు అధ్యక్షునిగా నియమించాలన్నారు.

ఎ. ఈశ్వరరెడ్డి విద్యావిధానం చాలా గోప్యభూయిష్టంగా ఉన్నదనీ, పదేపదే మార్పు జరపడం విజ్ఞతకు విరుద్ధం కాదని అన్నారు.

శ్రీమతి టి. జయప్రద ఇంటర్మీడియట్ బోర్డును సూచనా ప్రతిపత్తిగల సంస్థగాచేయాలని అన్నారు. విద్యార్థులకి విద్యా విధానంలో మార్పులు తెచ్చే విధానాన్ని ఆమె తీవ్రంగా గర్హించారు.

శ్రీ ఆర్. సత్యనారాయణరావు రాష్ట్రంలో విద్యావిధానానికి సంబంధించిన ఒక సమగ్ర మైన బిల్లు తీసుకురావాలని అన్నారు. ఇంటర్మీడియట్ అరగుతూ జూనియర్‌కళాశాలలో డిగ్రీకళాశాలలో కూడా ఉన్నాయని, ఈ రెంటిని ఎలా సమన్వయం చేస్తారని ప్రశ్నించారు.

శ్రీ జి. వెంకటరెడ్డి స్వాతంత్ర్యం తరువాత విద్యారంగంలో వచ్చినన్ని మార్పులు ఏ రంగంలోను రాలేదనీ, దీనివల్ల విద్యార్థుల మనస్సులలో ఒక అనిశ్చిత పరిస్థితి నెలకొనుతున్నదని అన్నారు.

శ్రీ పి. వి. జి. రావు ఇంటర్మీడియట్ పరీక్షలను విశ్వవిద్యాలయాలే నిర్వహించాలని అన్నారు.

శ్రీ జి. శివయ్య విద్యారంగంలో ఎప్పుడూ మార్పులు తెస్తుండటం మంచిదికాదన్నారు.

శ్రీ పి. జంగారెడ్డి జూనియర్ కళాశాలల్లో అనేక లోపాలు ఉన్నాయనీ, పైస్కూళ్ళను జూనియర్ కాలేజీలుగా మార్చడంతోబోర్డులు మాత్రం మారాయనీ అన్నారు. జూనియర్ కాలేజీలో వృత్తి విద్యను ప్రవేశ పెట్టాలని సూచించారు.

శ్రీ టి. వి. రామారావు బిల్లును సమర్థించారు.

సభ నిన్న మధ్యాహ్నం మూడు గంటలకు వాయిదా పడింది.

బ్రిటన్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటన

విద్యుత్ కార్మికుల ఆందోళన ఫలితం

లండన్, డిసెంబర్ 13: ఆరు రోజులుగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యుత్ సంక్షోభం వలన ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనటానికై బ్రిటిష్ ప్రభుత్వం నిన్న బ్రిటన్ అంతటా అత్యవసరపరిస్థితిని ప్రకటించింది.

నిబంధనల మేరకు సమ్మెచేయాలని కామన్ మెన్ సమ్మె చేయరాదని విద్యుత్ కార్మికులు చేసిన నిర్ణయం ఫలితంగా యీ సంక్షోభం సంభవించింది. కార్మికుల యీ నిర్ణయాలవలన విద్యుత్ సరఫరాలో కోత విధించారు.

నిన్న ఉదయం బ్రిటిష్ మంత్రివర్గం రెండు గంటలపేపు సమావేశం జరిపిన పిమ్మట ప్రభుత్వవర్గాలవారు పై నిర్ణయం ప్రకటించారు.

జీతాల పెంపుదలకోరుతూ కార్మికులు యిలా నిలింపడం మేరకు పని ఉద్యమాన్ని ప్రారంభించారు. కార్మిక సంఘాలు, విద్యుత్ యజమానుల మధ్య జరిగిన చర్చలు విఫలమైనాయి.

అత్యవసర పరిస్థితి ఉత్పన్నంపై బ్రిటిష్ రాణి లాంఛనంగా సంతకం చేసిన తరువాత విద్యుత్‌తో వాణిజ్య ప్రకటనలు, దుకాణాల ఎదుట వస్తువులు ప్రదర్శించుకునేందుకు విద్యుత్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధిస్తుంది.

ఇళ్లలో విద్యుత్ వాడకంపై పరిమితులు విధించటం గురించి ప్రభుత్వం ఈ దశలో ఆలోచించటం లేదని ప్రభుత్వ వర్గాలవారు చెప్పారు.

విజయవాడ, నూజివీడు తిరువూరుప్రాంతాలఅయకట్టు

స్థిరీకరణ ఇంకా పూరి కాలేదని శాసనసభలో మంత్రి సిద్ధారెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 13: వాగార్జునసాగర్ ఎడమ కాల్వపింద, విజయవాడ, తిరువూరు, నూజివీడు తాలూకాలలో ఆయకట్టు స్థిరీకరణ ఇంకా పూర్తికాలేదనీ నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ సింధిద్దారెడ్డి నిన్న శాసనసభలో తెలియజేశారు.

ఎడమకాల్వకింద స్థిరీకరించవలసిన ఆయకట్టు ప్రాంతం ఖరారయిన తర్వాత ఇది తేలగలదనీ ఆయన అన్నారు.

శ్రీ పి. నరసింగరావు అడిగిన ప్రశ్నకు శ్రీ సిద్ధారెడ్డి జవాబిస్తూ, నూజివీడు రాష్ట్రంలోని అప్పర్ప్రయిమరీ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్యను సవరించి, 1956 నవంబర్ 1వ తేదీకి పూర్వం పాండిచేరి రాష్ట్రం ఆ తర్వాత కూడా అంటే 1959జూన్ 24న సవరించబడిన వేతనాల స్కేళ్ళలోకి మార్చేందుకు పాండిచేరి తెలిపారు. సవరించబడిన వేతనాల స్కేళ్ళను కోరినవారికి అని ఇవ్వబడినదని, అందుచేత ఈ సూపర్వయిజర్లు విషయంలో లాభదాయకమయిన స్కేలు ఇవ్వడం రెండు, ఉపసంహరించుకోవడం అనే సమస్యేలేదని ఆయన అన్నారు.

శ్రీ మారుదారావు ప్రశ్నకు నీటిపారుదల శాఖమంత్రి జవాబిస్తూ, ఖమ్మంజిల్లాలో ఎడమకాల్వపై ముప్పేళ్ళు అప్పిడొట్టు నిర్మాణ పని రు. 76.40 లక్షల రూపాయల ఖర్చు కాగలదని ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా చీఫ్‌ఇంజనీరును కోరడం జరిగిందని చెప్పారు.

శ్రీ వెంగయ్య అడిగిన ప్రశ్నకు నిన్న తరహా నీటిపారుదల పథకాల నిర్మాణశాఖామంత్రి శ్రీ కొండారెడ్డి సమాధానమిస్తూ కర్నూలు జిల్లాలో కంబం చెరువు కాల్వలను బాగు చేయడానికి, తూములను అధునాతనం కావించడానికి 1967లో అంచనాలు తయారయినాయని అన్నారు. రు 1 లక్ష ఖర్చు కాగల పనులు త్వరలోనే ప్రారంభం కాగలదని చెప్పారు.

శ్రీ ముదివేడు అడిగిన ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు జవాబిస్తూ రాష్ట్రంలోని అప్పర్ప్రయిమరీ పాఠశాలల్లో జాతీయ విద్యార్థి సైనికదళం జూనియర్ కోర్సును ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదీలేదని అన్నారు.

శ్రీ నాదిలాలగోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి జవాబిస్తూ విద్యా రంగంలో ఉపకార వేతనాల కోసం విద్యా సంస్థలకు జారీ చేయబడి ఎస్. జి. ఓ.ల సమ్మేళనంగా 1970 మార్చి 30 నాటికి లెక్కించబడిన మార్పుదానికి పీలుకాకపోవడం బిల్లులను, గ్రాంటులను, చెక్కులను ప్రభుత్వం తిరిగి చెల్లబడి చేసినదని చెప్పారు.

మజ్లిస్ సభ్యులు శ్రీయుతులు అహ్మద్ హుస్సేన్, సుల్తాన్‌సలావుద్దీన్ ఒవైసీ, ఖాజా నిజాముద్దీన్‌లు అడిగిన ప్రశ్నలకు విద్యా మంత్రి సమాధానమిస్తూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రాంతీయ శిక్షణ సంస్థలను ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదీలేదన్నారు. ఒకవేళ ప్రవేశ పెట్టడం అంటూ జరిగితే జూనియర్ కళాశాల విషయంలో వలె ఉర్దూ బోధనాభాషను ప్రవేశ పెట్టడానికి ఏర్పాట్లు చేసే సంగతి గురించి పరిశీలించగలమని ఆయన హామీ ఇచ్చారు.

1970—71లో కేంద్ర ప్రాంతంలో 1910 మంది, తెలంగాణాలో 1101 మంది పాలిటెక్నిక్‌లకు దరఖాస్తులు పంపారని, పారిశ్రామిక శిక్షణ సంస్థలలో ప్రవేశం విషయమై దరఖాస్తుచేసిన విద్యార్థులందరి బోధనాభాష తెలుగేనని, తెలంగాణా విషయంలో లోగిట్టాను సేకరిస్తున్నారని అది అందగానే సభవారికి తెలియ జేయగలమని అన్నారు.

శ్రీ నాదిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ఆర్థికమంత్రి శ్రీ విజయ భాస్కర రెడ్డి జవాబిస్తూ సెలక్షన్ గ్రేడ్ ఉద్యోగులను సృష్టించే విషయంలో ప్రభుత్వం ఇది వరకే చర్య తీసుకున్నదని అవసరమయిన మార్గదర్శక సూత్రాలను నిర్దేశించినదని చెప్పారు.

ఈ సూత్రాల ఆధారంగా పెక్కు శాఖలు సెలక్షన్ గ్రేడులకు నియామకపుటుత్తర్వులను జారీచేశాయన్నారు. ఉపాధ్యాయుల వేతనాల స్కేళ్ళను సవరిస్తూ ఉత్తర్వులు ఇదివరకే జారీ అయినాయన్నారు. పంచాయతీసమితులు, జిల్లా పరిషత్‌ల ఉద్యోగుల ముద్రణాలయాల ఉద్యోగుల వేతనాల స్కేళ్ళను సవరిస్తూ కూడా ఉత్తర్వులు జారీ అయినాయన్నారు.

—:o:—

'రంగురంగుల రత్నదీపాలు' పుస్తకానికి కేంద్రం బహుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 13: 1969—70 సంవత్సరంలో నిర్వహించిన 15వ బాలసాహిత్యం పోటీలో 13 పుస్తకాలకు, లలిత ప్రతులకు, వెయ్యేసి రూపాయలు చొప్పున బహుమతులు లభించాయి. తెలుగులో శ్రీ ఎం. రామకృష్ణారావు వ్రాసిన రంగు రంగుల రత్నదీపాలు అనే పుస్తకానికి ఈ బహుమతి లభించింది.

మహాజనీ నివేదిక మంత్రివర్గం:

వెనుకబడిన జిల్లాల ఎం.పి.లు ఎత్తివేత

న్యూఢిల్లీ, డిసెంబరు 13: మైసూరు—మహారాష్ట్ర సరిహద్దు వివాదంపై మహాజన్ సంఘం నివేదికను పార్లమెంటుకు సమర్పించే ప్రతిపాదనపై "చక్కని కార్యనిర్వహణ సంధాన" అనుసరించాలని నివిధ రాజకీయ పక్షాలకు చెందిన మైసూరు ఎం. పి.లు నిన్న ఇక్కడ సమావేశంలో నిర్ణయించారు.

కేంద్రఉపమంత్రి సర్దార్ జినిమహిషి, శ్రీ కొల్లూరు మల్లప్ప (కాంగ్రెస్) శ్రీ ముల్కాగోవిందరెడ్డి (సి.పి.ఐ) శ్రీ గురుపాదస్వామి (సంస్థా కాంగ్రెస్), శ్రీ సుమతి మధాడ్డి (ఇం) ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మైసూరు ఆర్థికమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే ఈ సమావేశంలో ప్రసంగించారు.

శ్రీ హెగ్డే నిన్న కేంద్రమంత్రులు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావును, శ్రీ కె. హనుమంతయ్యను, హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకున్నారు.

మైసూరు ఎం.పి.లు నేడు రెండు గంటల పేపు చర్చలు జరిపారు. మహాజన సంఘం నివేదికను పార్లమెంటుకు సమర్పించినట్లయితే తాము అనుసరించవలసిన వ్యూహం మంచిదేనా గురించివారు చర్చించారు. తదనంతరసమావేశంలో ఒక నిర్ణయం తీసుకోవాలనుకొన్నారు.

ఏడు ఏమైనా మైసూరుకు చెందిన అందరు ఎం. పి.లు పార్టీ విధేయులు వేరయినా సరి హద్దు వివాదం విషయంలో చేసే సమావేశంలో తీసుకునే నిర్ణయాన్ని కలసికట్టుగా బలపరచాలని వారు తీర్మానించారు.

రైల్వే కాలనీలో అంజనేయ విగ్రహం

10 మంది ఉద్యోగులకు అధికారుల నోటీసు

విజయవాడ, డిసెంబరు 13: ఇక్కడ సత్యనారాయణపురం రైల్వే కాలనీలో అక్రమ ఆక్రమణగా ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్ఠించటంలో భాగస్వాములైనందుకు ఉద్యోగులుసుండి ఎందుకు సస్పెండు చేయకూడదో సంజాయిషీ చెప్పవలసిందిగా 10 మంది రైల్వే ఉద్యోగులకు రైల్వే అధికారులు నోటీసులు జారీ చేశారు.

9వ తేది రాత్రి విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. అప్పటి నుండి అధికారులు ఆ విగ్రహాన్ని అక్కడ నుండి తీసివేయటానికి ప్రయత్నిస్తున్నారు. కొందరు స్త్రీలు పురుషులు ఆ ప్రయత్నాన్ని నిరోధిస్తున్నారు.

రైల్వే ఉద్యోగులలో చాలా కాలంగా ఆ కాలనీలో శివాలయం, విష్ణ్వాలయం నిర్మాణం చేయాలని అభిలాష ఉంటుంది. కాని ఇంత కాలం అభిలాష అభిలాషగానే వుండిపోయి యిప్పుడాకా రూపం దాల్చింది.

ఇటువంటి నిర్మాణానికి అధికారులు అనుమతి యివ్వవచ్చునని రైల్వే బోర్డు యిదివరలో ఒక నిర్ణయం తీసుకున్నదని పై ఉద్యోగులు అంటున్నారు. ప్రతిష్ఠింపబడిన విగ్రహాన్ని అధికారులు దయదల్చవలసిన విధానానికి ప్రయత్నిస్తున్నారని ఉద్యోగులు భారత ప్రధానికి, రైల్వే మంత్రికి పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులకు, యితర ప్రముఖ అధికారులకు తంతిమూలంగా తెలియజేశారు.

జిల్లా కలెక్టరును, సబ్‌కలెక్టరును కలుసుకుని ఒక మెమొరాండం సమర్పించారు. సబ్ కలెక్టరు స్థలం తనిఖీచేసి పోయారు.

ఆంధ్రదేశంలోని ప్రముఖ పట్టణాలలోని రైల్వే కాలనీలో ఆలయాలున్నాయనీవిజయవాడ రైల్వే కాలనీవంటి పెద్ద రైల్వే కాలనీలో యింతకాలం దేవాలయం లేక పోవటం చాలా కొరతగా వుందని అందువల్ల అక్కడ ఆలయ నిర్మాణం కావడం చాలా అవసరమని అక్కడి ఉద్యోగుల కుటుంబాలవారు భావిస్తున్నారు.

మద్రాసులో 100 మంది అరెస్టు

మద్రాసు, డిసెంబరు 13: నగరంలో అమలులోవున్న నిషేధాజ్ఞలను ఉల్లంఘించి సంఘటనగా పోలీసులు నిన్న 100 మందిని అరెస్టు చేశారు.

తమిళబోధన భాష విధింపునకు నిరసనగా గత మంగళవారంనాడు సచివాలయం ఎదుట ప్రదర్శన జరిపిన విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీ దృష్ట్యా ఎలాంటి సంఘటనలు సంభవించకుండా చూడడంకోసం నగరంలో నిషేధాజ్ఞలను జారీ చేశారు.

గత రాత్రి 600 మందిని సంఘ వ్యతిరేకులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు.

మద్రాస్‌లో హరాళ్ విఫలం

మద్రాసు, డిసెంబర్ 13: మద్రాసు నగరంలో నిన్న జరుగవలసి ఉన్న హర్తాల్ విఫలమయింది.

విద్యార్థి ప్రదర్శకులపై పోలీసుల జులుంకు నిరసనగా హర్తాల్ జరుపవలసిందిగా తమిళనాడు విద్యార్థి కాంగ్రెసు, సంస్థా కాంగ్రెసు రాష్ట్ర విద్యార్థి శాఖ పిలుపు ఇచ్చాయి.

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న సాయంకాలం ఒక ప్రకటన చేస్తూ హర్తాల్‌ఘోరంగా విఫలమయినదన్నారు. తమిళాన్ని అభివృద్ధి పరచాలన్న ప్రభుత్వ విధానాన్ని వాణిజ్య లోకం గట్టిగా బలపరుస్తున్నదనడానికి ఇది నిదర్శనమని అన్నారు.

రాప సాయిలో మత సామరస్య సంఘం

ప్రభుత్వం ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 13: మత సామరస్య విషయమై రాష్ట్ర స్థాయిలో సమైక్యతామండలి ఏర్పాటు గురించి రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనమండలిలో ప్రకటించారు.

మతసామరస్య సాధన సమస్య విషయంలో కేంద్రం నుండి కొన్ని సలహాలు, కొన్ని ఆదేశాలు అందినట్లుకూడా శ్రీ కె. కోటీశ్వరరావు వేసిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలియజేశారు. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా యీ సలహాలను ఆ దేశాలను సభ ఎదుట ఉంచటం మంచిదికాదని కూడా ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ ముస్లింలీగు మత సంస్థ అవునా కాదా అని చెప్పవలసింది తాము కాదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

కొందరు సభ్యులు ప్రశ్నలు వేయటానికి ప్రయత్నించగా ఆంధ్రప్రదేశ్‌లో మతసామరస్యం పూర్తిగా ఉన్నందున యిటువంటి ప్రశ్నలు వేయునవసరంలేదని సభా వ్యక్తుడు శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.

—:o:—

ఆస్టేలియాకు 3 వికెట్లకు 84 పరుగులు

పెర్త్, ఆస్ట్రేలియా, డిసెంబరు 13: ఆస్ట్రేలియా, ఇంగ్లాండుల మధ్య ఇక్కడ జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టులో రెండవ రోజున నిన్న ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు నష్టానికి 84 పరుగులు తీసింది. అంతకుముందు ఇంగ్లాండ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 397 పరుగులకు ఆలవుట్ అయింది.

విజయవాడ పరిసరాలలో లారీ, బస్సు ప్రమాదాలు

శాసనమండలిలో ప్రసావన: రాకపోకల క్రమబద్ధంచర్యలు: మంత్రి వెంగళరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 13: విజయవాడ దాని పరిసర ప్రాంతాలలో జరిగిన లారీ బస్సు ప్రమాదాలు నిన్న శాసన మండలిలో ప్రధానంగా చర్చకు వచ్చాయి.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వై. వి. కృష్ణారావు (మి.క.) వేసిన ప్రశ్నపై ఈ ప్రస్తావన వచ్చినప్పుడు అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ జలగం వెంగళరావు విజయవాడ లోను, ఇతర ప్రాంతాలలోనుకూడా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి లారీలు, బస్సులరాకపోకలు సక్రమంగా కొనసాగడానికి కొన్ని ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు.

విజయవాడలో లారీలలోకి సరకులు ఎక్కించడం దింపడం వంటి పనులు ఉండే రవాణా స్థలాలను అన్నింటినీ ఆటోమేటిక్‌కు తరలించే ప్రయత్నం కూడా జరుగుతున్నదని శ్రీ వెంగళరావు చెప్పారు.

ఈ పట్టణంలోను రాకపోకలను క్రమబద్ధం చేయడం కోసం అనుసరించే పద్ధతి మెరుగు పరచడం జరిగిందనీ, నిరంతరం పోలీసు విభాగపువారు ఇ, ఇదుకోసం ట్రాఫిక్‌పోలీసు సిబ్బందిని పెంచడం కూడా జరిగిందనీ, బరువు ఎక్కువ మోయడము అలివిగాగా వెళ్ళడం వంటి పనులు విషయంలో కటినంగా వ్యవహరించడం జరుగుతున్నదని శ్రీ వెంగళరావు అన్నారు.

ఈ విధంగా వ్యవహరించడం ప్రజలకు సమస్యలు కలిగిస్తారని, అయినా ప్రభుత్వం కటినంగా వ్యవహరిస్తున్నదని మంత్రి చెప్పారు.

ప్రధాన ప్రశ్నకు జవాబిస్తూ 1970 మొదటి అరు మాసాలలో 17 లారీ, బస్సు ప్రమాదాలు జరిగాయనీ, 13 మంది చనిపోయారనీ ఆయన అన్నారు.

హైదరాబాద్—విజయవాడ జాతీయ రహదారిలో ఇదే కాలంలో 30 లారీ, బస్సు ప్రమాదాలు జరుగగా 25 మంది చనిపోయారని ఆయన శ్రీ కృష్ణారావు వేసిన మరో ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

వీధులోనికి వచ్చేటప్పుడు పెట్టింగ్ లారీలు, బస్సులు వేగంతగ్గి చెట్లు రూపాలనీ శ్రీ కృష్ణారావు సూచించారు. ఈ జాతీయ రహదారిలో ఏ పెట్టా మనిషయినా ఈ వాహనాలు రాకపోకలు అడ్డువుల్లో వుండడానికి రవాణా పోలీసు శాఖలో సిబ్బంది సమన్వయ కృషిగావాలని మంత్రి అన్నారు.

తెల్లవారుజామున రెండు గంటలనుండి ఇదయగా తరు గంటల వరకు ఈ రవాణా లారీలు నడపడం నిషేధించాలని, ఆ కాలంలో డ్రైవర్లు నిద్ర మత్తులో వుండి రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడు తున్నదని శ్రీ కృష్ణారావు సూచించారు. ఈ సూచన కూడా ప్రభుత్వం పరిశీలనలో వున్నదని శ్రీ వెంగళరావు అన్నారు.

బ్రూక్స్
వగరుచి సువాసన వస్సెన్సులు

గ్రామోద్యోగుల జీతపుస్కేళ్లు పెంచాలి

తాలూకా సంఘాల కార్యకర్తలసభలో విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 13: ఎస్. జి. ఒ. ల జీతాలు తరచు పెంచే రాష్ట్ర ప్రభుత్వం 1959 నుండి రాష్ట్ర గ్రామోద్యోగుల జీతాలు పెంచలేదని అందువల్ల వెంటనే పెంచుటకేందిగా కోరుతూ ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ మొన్నటికిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఇటీవల ఇక్కడ జరిగిన రాష్ట్ర గ్రామోద్యోగుల తాలూకా సంఘాల కార్యోద్యోగుల కార్యకర్తల సమావేశంలో శ్రీ సత్యనారాయణ ప్రసంగిస్తూ 1971 జనవరిలో గ్రామోద్యోగులు సుమారు 25 కోట్ల భూమి శిస్తు, సుమారు 10 కోట్ల టక్కులు బిరాణాల వసూలు చేయాల్సిన బాధ్యత వహించాల్సి వస్తుందని యింత అధిక భారం వహించే గ్రామోద్యోగుల జీతాలు పెంచటంలో ప్రభుత్వం యింత కాలం ఉదాసీనత వహించడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తపరచారు.

1969 అక్టోబరులో సర్వీసులో ఉన్న గ్రామోద్యోగులందరికీ సెక్యూరిటీ డిపాజిట్లు మినహాయించాలని కూడా శ్రీ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

అక్టోబరులో 10 అంశాలతో కూడిన మెమొరాండం ప్రభుత్వానికి సమర్పించటం జరిగిందని, ఆ మెమొరాండంలో కోరిన కోర్కెలను యీనెల 15వ తేదీలోగా తీర్చవలసిందిగా కోరటం జరిగిందని శ్రీ సత్యనారాయణ వివరించారు.

ఇటువంటి పరిస్థితులలో గ్రామోద్యోగులందరు సమైక్యంగా ఉండి తప్పనిసరి ప్రభుత్వం పండి ఏదైనా సాధించటం ముఖ్యం అవుతుందని, వేర్పాటు ధోరణులు సంఘ భవిష్యత్తుకే కాక సంఘ ప్రయోజనాలకు కూడా తీరని నష్టం కలిగిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశానికి 100కు పైగా కార్యకర్తలు హాజరైనారు.

మొన్న సాయంత్రం గ్రామ చావడిలో ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల కార్యవర్గ సమావేశం జరిగింది. 16 మంది కార్యవర్గ సభ్యులే కాక 50 మంది వివిధ తాలూకాల కార్యోద్యోగులు హాజరైనారు.

ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం ప్రభుత్వానికి సమర్పించిన మెమొరాండంకు సమాధానం యీ నెల 15వ తేదీలోగా రావాల్సి ఉండగా, సంఘంలో వేర్పాటు ధోరణులు సంఘ బలహీనతకు దోహదం చేస్తాయని, అందువల్ల సమైక్యంగా ఉండటం అవసరమని ప్రధాన కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ, శ్రీయుతులు గోపాల కృష్ణమూర్తి, జి. ఎం వెంకటరావు ఉద్బోధించారు.

అందుమీదట యితీవల ఏర్పడిన గ్రామ హెడ్‌మెన్ల సంఘం ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘంలో విలీనమై సంఘ సమైక్యతకు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తీర్మానం ఆమోదించారు.

ఈ సందర్భంలో గ్రామ హెడ్ మెన్ల సంఘంతో సంప్రదింపులు, ఉత్తరప్రత్యుత్తరాలు నిర్వహించటానికి, సంఘ సర్వసభ్య సమావేశాన్ని జనవరిలో నిర్వహించటానికి స్థలము, తేదీ నిర్ణయించటానికి కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణకు అధికారమిస్తూ కార్యవర్గం తీర్మానించింది.

—:o:—

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి

బందరుసమావేశంలో విజ్ఞప్తి

బందరు, డిసెంబరు 13: నిరుద్యోగ సమస్య పరిష్కారంకు రేడియోలు, ట్రాన్సిస్టరు మరమ్మతు వగైరా దాని విద్య ప్రణాళికలో చేర్చి వృత్తి ప్రాధాన్యతగల విద్యా బోధన జరపాలని ప్రభుత్వానికి సూచిస్తూ పట్టణ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం తీర్మానించింది.

ఈ సమావేశానికి శ్రీ దేవరకొండ పరశురామ శర్మ అధ్యక్షత వహించారు.

పదవ తరగతి పరీక్ష పేపర్ల కాలపరిమితి రెండున్నర గంటలకు పెంచుటవల్ల, పేపర్లు దిద్దే ఉపాధ్యాయులకు యిచ్చే ప్రతిఫలం 55 పైసలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా పరిషత్తులకు ఇస్తున్నట్లే మారు శాతం గ్రాంటు పురపాలక సంఘాలకు మంజూరు చేయాలని, స్వల్పకాలిక బి. ఇడి. కోర్సు పునరుద్ధరించాలని, లేనిచో ఉపాధ్యాయులు ప్రైవేటుగా పరీక్షలకు వెళ్లే సౌకర్యం ఏర్పాటు చేయాలని విడివిడిగా తీర్మానాలు చేశారు.

ప్రదర్శనలో శ్రీ పి. వి. రావన్, శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీమతి పి. సత్యమ్మల మరణాలకు సంతాపం వ్యక్తపరిచారు.

సర్వశ్రీ డి. వి. నరసయ్య, ఎ. హనుమంతార్యులు, పి. వెంకటరావు, బి. వి. రఘువరావు, ప్రభృతులు చర్చల్లో పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ టి. ఎల్. కాంతారావు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

తణుకులో ఆంధ్ర బ్యాంకు భవనం

తణుకు, డిసెంబరు 13: తణుకు ఆంధ్రా బ్యాంకుకు మెయిన్‌రోడ్ మీద నూతనముగా కట్టిన భవనమునకు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ ప్రారంభోత్సవం జరిపారు. బ్యాంకుల జాతీయకరణను విమర్శిస్తూ, జాతీయం కాని బ్యాంకులలో ఆంధ్రా బ్యాంకు కృషిని శ్లాఘించారు. ఆంధ్రా బ్యాంకు అధికారి శ్రీ

గుంటూరు మున్సిపల్ ఉన్నత పాఠశాలలు

పరీక్ష ఫలితాలు తగుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబర్ 13: గుంటూరు పురపాలక సంఘం 1969—70 సంవత్సర పరిపాలన వివేదిక ఆమోదించబడుతున్నది. పురపాలక సంఘం ఆధ్వర్యంలోని ఉన్నత పాఠశాలల పరీక్షా ఫలితాలు అధ్వాన్నంగా వున్నట్లు నివేదికలో వెల్లడయింది. పట్టణంలో 2 ఉన్నత, బహుశాఖ్య సాధక పాఠశాలలున్నాయి. ఇందులో 5 ఉన్నత పాఠశాలలు స్థానిక సంఘం యాజమాన్యంలో వున్నాయి. 1969—70 సంవత్సరం జరిగిన 10 వ తరగతి (ఎస్. ఎస్. సి.) పరీక్షలో ఈ పాఠశాలల ఫలితాలు ఇలా వున్నాయి: శ్రీ జలగం రామారావు మెమోరియల్ ఉన్నత పాఠశాలనుండి 140 మంది హాజరు కాగా 26 మంది విద్యార్థులు కృతార్థులయ్యారు. పట్టాభిపురం మునిసిపల్ హైస్కూల్‌నుండి 45 మంది విద్యార్థులు హాజరు కాగా 24 మంది కృతార్థులయ్యారు. అగ్రహారంమునిసిపల్ హైస్కూలు నుండి 33 మంది విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి కృతార్థుడయ్యారు. కమ్మూరిబాయి మెమోరియల్ మునిసిపల్ హైస్కూలునుండి 33 మంది విద్యార్థులు హాజరు కాగా 18 మంది కృతార్థులయ్యారు. శ్రీమతి కాసు కాశాయమ్మ మున్సిపల్ హైస్కూలునుండి 108 విద్యార్థులుహాజరుకాగా ఇద్దరు కృతార్థులయ్యారు.

పురపాలకోన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 1968—69 లో 3133 కాగా 1969—70 లో 2848 కి తగ్గింది. పురపాలక శాఖ పాఠశాలల పట్ల పౌరులకుమోజు తగ్గినట్లు రుజువవుతున్నది. పట్టణంలోని 51 ప్రైవేటు పాఠశాలలతో కలసి పురపాలక సంఘం ఆధ్వర్యాన 86 ప్రాథమిక పాఠశాలలు వున్నాయి. ఇందులో ఎనిమిదింటికి స్వంత భవనాలు వున్నాయి. మిగిలిన పాఠశాలల భవనాలు అద్దె కింద పరీక్షా జరిగిన సంవత్సరంలో 54028 రూపాయలు ఖర్చుఅయింది. భవనాల నిర్మాణం నిమిత్తం 1970—71 సంవత్సరం బడ్జెట్‌లో రు. 41,800 కేటాయించబడింది.

—:o:—

పత్తెనపల్లి తాలూకా ఉపాధ్యాయ గిల్డు

పత్తెనపల్లి, డిసెంబరు 13: పత్తెనపల్లి తాలూకా ఉపాధ్యాయగిల్డు సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. సెకండరీగ్రేడు ఉపాధ్యాయులు బి. ఎ. పట్టభద్రులైతే బి. ఇడి. పరిసమాప్తం గుర్తించాలని ప్రభుత్వానికి సమావేశంవారు విజ్ఞప్తి చేశారు.

తాలూకా గిల్డుకు శ్రీ టి. నారాయణదాసు అధ్యక్షులుగా శ్రీమతి డి. హెచ్. జ్ఞానసుందరమ్మ ఉపాధ్యక్షురాలుగా, శ్రీ డి.ఎస్. మల్లిఖార్జునరావు కార్యదర్శిగా, శ్రీ ఎం. రామలింగారెడ్డి జాయింటు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

సమావేశానికి శ్రీ పుల్లి ఆదినారాయణ అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ డి. ఎస్. మల్లిఖార్జునరావు నివేదిక సమర్పించారు. శ్రీయుతులు వి. ఎస్ వయ్య, ఎన్. సాంబమూర్తి, కె. లోకనాథం ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ డి. ఎస్. మల్లిఖార్జునరావు వందన సమర్పణ చేశారు.

—:o:—

రాజోలు విద్యార్థుల శ్రమదానం

రాజోలు, డిసెంబరు 13: రాజోలు ప్రభుత్వ కళాశాల సమాజ సేవా సంఘపు విద్యార్థులు రాజోలులో 11వ వార్డులోని హరిజనవాడలో సమాజ సేవా కేంద్రమును నెలకొల్పి పెయింట్ రోడ్డు నుండి హరిజనవాడను కలుపు సుమారు 800 గజముల రోడ్డును పోశారు. పాతగన్నవరం పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ బోళ్ల సత్యనారాయణమూర్తి కార్యక్రమమును ప్రారంభించారు. అమలాపురం ఆర్. డి. ఒ. శ్రీ ఎన్. మదన మోహనరెడ్డి ఈ సందర్భములో జరిగిన బహిరంగ సభకు అధ్యక్షత వహించారు. రాజోలు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ రుద్రరాజు భీమరాజు ప్రారంభోపన్యాస మిచ్చారు. శ్రీ వెంపరాల కామేశ్వరరావు, పంచాయితీ సర్పంచ్ శ్రీ నున్న నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అన్నాప్రగడ లక్ష్మీ నారాయణ సేవా కార్యక్రమములవిశిష్టతనువివరించుచూ, కాయకష్టము నిరసింపబడుటలోని అవుచిత్యమును గర్హిస్తూ, ప్రతి ఒక్కరూ కనీసము తమ పని తామే చేసుకొనుటకు ప్రయత్నించవలసినదిగా ఉద్బోధించారు. హరిజన బాల బాలికలకు పలకలు, బలపములు, బనీన్లు పంచి పెట్టారు. ఇంటిని పరిశుభ్రముగా ఉంచినందుకు ఒక బహుమానము, బిడ్డను ఆరోగ్యవంతముగా పెంచినందుకు మరియొక బహుమానము ఇవ్వబడినవి. తహసిల్దార్ శ్రీ డి. సత్యనారాయణ నిరుపేద హరిజనులకు చీరెలు, దుప్పట్లు పంచి పెట్టారు. సంఘ కార్యదర్శి శ్రీ బి. స్వామిజీ కృతజ్ఞతాభివందనము అర్పించారు. (స్వ. వి.)

—:o:—

ఎన్. సూర్యనారాయణమూర్తి, శ్రీ ప్రసాద్ గారికి స్వాగతం చెప్పారు. స్థానిక ఏజెంటు శ్రీ సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.



కృష్ణాజిల్లా రుద్రపాక శివారు రాజులపాడులో హరిజన కాలనీ కృష్ణాజిల్లా కలెక్టరు శంకుస్థాపన చేయడాని. వచ్చినప్పుడు గీసిన ఫోటోలో జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ పిల్లుమనేని కోటేశ్వరరావు, జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి, రుద్రపాక సర్—పంచ్ శ్రీ పిల్లుమనేని భూపతిరాయుడు, మండవల్లిసమితి అధ్యక్షులు శ్రీ బొప్పన జోగేశ్వరరావు ప్రభృతులను చూడవచ్చు.

రాష్ట్ర వార్తలు

సమరాజంట సర్పుల కర్వం

గుంటూరు జిల్లాలో వివరణ

గుంటూరు, డిసెంబర్ 13: వైద్యులతోపాటు సర్పులు (మంత్రసానులు) కూడా రోగుల ఆరోగ్యాభివృద్ధి విషయంలో సమానత బాధ్యత వహించవలసివుందని గుంటూరు జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. సూర్యనారాయణ ఇక్కడ పేర్కొన్నారు. స్థానిక జూనియర్ కాలేజ్ వీర్పాటు చేసిన సర్పుల దినోత్సవంలో డాక్టర్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొంటూ సర్పులను సమాజంలో గౌరవ ప్రదంగా చూడాలని అన్నారు.

కాలేజ్ అధ్యక్షులు శ్రీ ఆర్. వి. ఎస్. సుబ్బారావు అధ్యక్షత వహించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ కె. కామేశ్వరి వందేశాలు పలికారు.

విజ్ఞానశాస్త్ర ప్రదర్శనం

ఏలూరులో

ఏలూరు, డిసెంబరు 13: గాంధిసగర్ పురపాలక సంస్థాధీన పాఠశాల భవనంలో ఏర్పాటు చేయబడిన జిల్లా స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనానికి వచ్చిన అతిథులను స్వాగతం చెప్పుతూ, నేటి కాలంలో విదేశ ప్రగతియైన, ఆ దేశపు జ్ఞాన శాస్త్ర పైరువ్వం మీదనే ఆధారపడి ఉందని, జిల్లా విద్యా శాఖాధికారి శ్రీమతి కె. సుబ్బమ్మాస్వామి అన్నారు.

ఇంత సంఖ్యమైన విషయంలో జిల్లాలోని 1[illegible] ఉన్నత పాఠశాలలు చేరాలి సంఖ్యలో పాఠశాలలు మాత్రమే పాల్గొనడం విచారకరం. మిగిలిన పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు ఈ విషయంలో అసక్తి కన్పర్చక పోవడం శోచనీయం. ఈ విషయంలో కొన్ని ఆర్థిక మైన ఇబ్బందులు ఉండవచ్చును. గాని, అవి అధిగమించడం కేవలం కష్టమైనవిగాను అన్నారు.

సభా ప్రారంభంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పుల్లాబ్ శ్రీరామ మూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు. ఏలూరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ టి. ఎస్.ఎల్. సత్యనారాయణ జాతీయ పతాకావిష్కరణ చేసి, సభాధ్యక్షత వహించారు. బి. సి. ఆర్. రెడ్డి కళాశాల ప్రధానాచార్యులు శ్రీ పి. వి. కృష్ణయ్య ప్రసంగించి ప్రారంభం చేశారు. అనేక మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు హాజరయ్యారు. ప్రదర్శన ముందు చంద్రోపరాలన్ని ప్రతిబింబించే అడుగుల వ్యాసం గల సమాధాన దాని పైన లూనాకోడ్ దిగడం, ప్రేక్షకులను చాలా ఆకర్షించింది.

అనేక పాఠశాలల నుండి, విద్యార్థులు, విజ్ఞాన శాస్త్ర సంబంధమైన ఉపకరణాలు ప్రదర్శించారు. ఈ సంవత్సరం బాలికలకు ప్రత్యేకంగా పెంటాగాన్‌లోని కళాశాలలో ప్రదర్శన యొకటి ఏర్పర్చారు. (స్వ. వి)

నందివాడలో గిరిజన గృహ నిర్మాణకాలనీకి శంకుస్థాపన

గుడివాడ, డిసెంబర్ 13:—ఇక్కడకు అయిదు మైళ్లలోని నందివాడ గ్రామంలో యానాది గృహ నిర్మాణ కాలనీకి కృష్ణా జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ జి. కుమారస్వామిరెడ్డి శంకుస్థాపన జరిపారు.

రు 40 వేల ఖర్చుతో గిరిజనులైన యానాదులకు 26 గృహాలను నిర్మిస్తారు.

గత సంవత్సరం యిందు కోసం, 3 ఎకరాల స్థలాన్ని రు. 15 వేల వ్యయంతో సమకూర్చటం జరిగింది.

ఈ సందర్భంలో మాట్లాడుతూ, శ్రీ కుమారస్వామిరెడ్డి, 71 మార్చిలోగా ఇండ్ల నిర్మాణం పూర్తి అయేట్టుగా ఇంజినీరింగు సిబ్బందితో సహకరించి పని చేయవలసిందిగా గిరిజనులకు విజ్ఞప్తి చేశారు.

కుటుంబ నియంత్రణ అవలంబించవలసిందనీ, పిల్లలకు చదువు చెప్పించవలసిందని కూడా ఆయన ఉద్బోధించారు.

ఈ సంవత్సరం గుడివాడ డివిజనులో ఇటువంటి 500 గృహాలను నిర్మించటం జరుగుతుందని ఆర్. డి. ఒ. శ్రీ ఎన్. వి. హెచ్. శాస్త్రి తెలియ జేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, అధ్యక్షత వహించారు.

గ్రామ సర్పంచ్, శ్రీ వేములపల్లి కోదండ రామయ్య వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

అవనిగడ్డ సమితి గ్రామంలో అభివృద్ధి పన్ను

బందరు, డిసెంబరు 13:—అవనిగడ్డ పంచాయితీ సమితి ఏరియాలో పంట భూములోని మాగాణి ఎకరాకు రు 10లు, మెట్ట భూమికి ఎకరాకు రు 5లు వంతున వసూలు చేస్తే మొత్తం రు 8 లక్షలు వస్తాయి—ప్రభుత్వం మరో ఎనిమిది లక్షలు యిస్తుంది. ఈ మొత్తాలతో సమితికి చెందిన గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చునని దీనినిగురించిన పూర్తి వివరాలు వచ్చే సమావేశంలో అంద జేయగలనని సమితి జనరల్ బాడీ సమావేశంలో అధ్యక్షులు శ్రీ నుండలి వెంకట కృష్ణారావు వెల్లడించారు.

ఈ సూచనను అంతా హర్షించారు. (స్వ. వి)

కృష్ణాజిల్లాలో 15 వేల టన్నుల ధాన్యం కొనుగోలు

ఆహార కార్పొరేషన్ డిప్యూటి మేనేజర్ ఎం. ఎ. హకీం ప్రకటన

విజయవాడ, డిసెంబరు 3: కోస్తా జిల్లాలలో ఆహార కార్పొరేషన్ క్రొత్త పంట పరిధాన్యాన్ని బాగా విరివిగా కొంటున్నారని ఆహార కార్పొరేషన్ డిప్యూటీ మేనేజరు శ్రీ ఎం. ఎ. హకీం విన్నిక్కడ ప్రకటించారు.

శ్రీ హకీం స్థానిం ధాన్యం ప్రాక్యూర్ మెంటు నిర్వహణాధికారి.

ఒక్క కృష్ణాజిల్లాలోనే గత వారం రోజుల్లో 15000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయటం జరిగిందని ఆయన తెలియజేశారు.

ఈ నెల 15వ తేదీనాటి లక్ష్యం జరుగుతూనే వుంటాయి. రైతులు అమ్ముకొనేందుకు ఎంత ఆహారకార్పొరేషన్ కొంటుందని శ్రీ హకీం స్పష్టం చేశారు. అన్ని మండల కేంద్రాలలోను ఆహార కార్పొరేషన్ ప్రతినిధులు నియమితులైనారు. ఏజంటు కొనుగోలు పద్ధతి చెల్లించటం విషయంలో కొంత ఆలస్యం జరిగిందని ఆ యిబ్బంది యిప్పుడు తొలగిపోయిందని శ్రీ హకీం తెలియజేశారు. 3 శాతం పన్ను మాత్రమే వసూలు చేయవలసిందిగా వాణిజ్య పన్ను శాఖ వారిని ఆదేశించటం జరిగిందని మిగతా శాతం రాష్ట్రం వెలుపల ప్రాంతాలకు ఎగుమతి చేసినప్పుడు ఆహార కార్పొరేషన్ చెల్లిస్తుందని శ్రీ హకీం స్పష్టం చేశారు.

—:o:—

ఎగువసీలేరు విద్యుత్ సిబ్బంది కోర్కెలు

అంచెలవారీ నిరాహారదీక్ష నిర్ణయం

ఎగువసీలేరు, డిసెంబరు 13: వ్యవగ్రామాలకు వెళ్లడానికి సంబంధించిన రాయితీ బిల్లులను ఆహారసీను విభాగం సిబ్బంది సమర్పించి ఉన్నారు. అవి ఈరోజు వరకు అపరిష్కృతంగా ఉన్నాయి. ఎలాంటి జాప్యం లేకుండా ఆ మొత్తాన్ని ఇప్పించవలసిందిగా ఎగువ సీలేరు విద్యుత్ సిబ్బంది సంఘంవారు కోరుతున్నారు. మేరకు రాష్ట్ర విద్యుత్ బోర్డుకు వినతి పత్రం సమర్పించదలచారు. స్వస్థలాలకు వెళ్లడానికి సంబంధించిన రాయితీలను 1970—71 లకు కూడా వర్తింపచేయాలని కోరుతున్నారు.

కాంట్రాక్టరీ అలవెన్సు 1—7—70 నుండి మరి ఒక సంవత్సరంపాటు ఇవ్వాలని కూడా వారు కోరుతున్నారు.

కోర్కెల పరిష్కారం జరుగకపోతే డిసెంబరు 0 వ తేదీ నుండి అంచెలవారీ నిరాహార దీక్ష జరుపాలని నిర్ణయించారు. అప్పర్ సీలేరు ఆహారసీను విభాగం పనివారు వచంబరు జీతాలను తీసుకొనే నిరాకరించారు.

కోదాడ సమితిలో రైతులకు ఋణాలు

నల్గొండ, డిసెంబరు 13: కోదాడ పంచాయితీ సమితి వ్యవసాయ స్థాయి సంఘం ఇటీవల సమావేశమై రైతులకు చెరువులు, పన్నుల రక్షణకు ఋణాలుగా రు. 232500 లు మంజూరు చేశారు. వ్యవసాయ పద్దులకింద ఈ సంవత్సరం ఎనిమిది వేల రూపాయలు ఖర్చు పెట్టడానికి కూడా మంజూరు చేశారు.

పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ బి. పాపిరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.00 మ.1.50.సా.7.00ఆంగ్లంలో వార్తలు: ఉ. 6.40. 8.15 మ. 1.30, సా. 6.00 రా. 9.00, 10.30.

మంగళ వారం, డిశెంబర్ 15

హైదరాబాద్ -ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 అమరవాణి 7.40 సూక్తి ముక్తావళి 7.50 స్తుతిమాల 8.30 విజయవాడ వలె.

మ. 11.45 ఉన్నతపాఠశాలలకు 12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ 2.00 లలిత సంగీతం 2.10 ఉన్నత పాఠశాలలకు.

సా. 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు6.30గ్రామస్థులకేడియో గోష్ఠి 7.15 వ్యవసాయం, గృహ నిర్వహణ 7.30 గానసుధ 8.00 పరిచయ పత్రం 8.30 నీరు కోరిన పాటలు 9.15 సంక్షిప్త శబ్ద చిత్రం 10.35 జనగణమన.

హైదరాబాద్ -బి

కడప (333.3 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా. 5.55 నుండి రా. 10.35 వరకు

217.4 మీటర్లు

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగమ సంగీత్ 7.00 కమలాదేవిధన్రీ.

మ. 2.00 కాలిసెట్ 2.20 కాలిసెట్ 2.30 స్త్రీల కార్యక్రమము

రా. 7.45 యువభారతి 8.00 ప్రసంగం 8.15 కమలాదేవిధన్రీ 9.00 చిత్ర పద్యే 11.15 జనగణమన.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 ప్రాంతీయ సంగీతం 7.15 అమరవాణి 7.30 వాద్య బృందం 7.45 సంగీత శిక్షణ 8.30 ఎ. మనోరమ: వయోలిన్.

మ. 11.45 ఉన్నతపాఠశాలలకు 12.05 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి. 1.40 పసిడి పంటలు 2.01 చిరామ సంగీతం 2.10 ఉన్నత పాఠశాలలకు.

సా. 5.30 ఎ. మనోరమ: వయోలిన్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.25 వ్యవసాయదారులకు 6.30 కల్పలత 7.15 పంటసీమలు 7.45 యువ భారతి 8.15 మన నౌకాదళము 9.15 సంక్షిప్త శబ్ద చిత్రం 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

416.7 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 అ. భా. సం. కార్యక్రమం 8.15 ఎ. రామకృష్ణన్ 8.45 చిత్రగానం 9.15 త్యాగరాజ కీర్తనై విశిక్కం 9.30 వయోలిన్ 10.30 ఘంటశాల వెంకటేశ్వరరావు.

మ. 12.00 వీణ 12.30 టి.కె. వెంకట్రామన్ 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి.

సా. 5.30 సంగీత సాటము 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8.00 ఆటల పోటీ 8.15వీణ 9.15గాత్రం 11.00 జనగణమన.

ధాన్యం కొనుగోలు పన్ను

ఆహార సంధి కొనుగోలు ఏజెంటుశాతం చెల్లిస్తేచాలు

విజయవాడ, డిసెంబరు 1[illegible]: భారత ఆహార సంస్థ కొనుగోలు ఏజంటు చెల్లించవలసిన 'హేర్వేజింగ్ పన్ను' విషయంలో వాణిజ్య పన్నుల శాఖవారు 3 శాతం చెల్లించాలని పట్టుపడుతున్నారని అయితే యీ సమస్యను భారత ఆహార సంస్థ విజయవాడ శాఖ అధికారులు వాణిజ్య పన్నుల శాఖ అధికారుల దృష్టికి తీసుకొనివచ్చి రాష్ట్రంలోని ప్రాంతాలకు యీ సరుకులు పంపిస్తున్నట్లయితే 3 శాతం హేర్వేజింగ్ పన్ను చెల్లిస్తే చాలునని, కొనుగోలుచేసిన రాష్ట్రం అవతల ప్రాంతాలకు ఎగుమతి చేయరని, రాష్ట్రం అవతల ప్రాంతాలకు ఎగుమతి అయే సరుకుకు భారత ఆహార సంస్థ మరగా 2 శాతం చెల్లించగలదని హామీ యిచ్చిందని భారత ఆహార కార్పొరేషన్ విజయవాడ శాఖ డిస్ట్రిక్టు మేనేజరు శ్రీ ఎం. సుకుమారన్ పేర్కొన్నారు.

అందువల్ల ఆహార కార్పొరేషన్ కొనుగోలు ఏజంట్లు హేర్వేజింగ్ పన్ను క్రింద 3 శాతం చెల్లిస్తే చాలునని వారు స్పష్టం చేశారు.

ఆమ్మకం పన్ను తాలూకు చెల్లించవలసిన 3 శాతం వారు బిల్లులో చేర్చి వసూల చేసుకోవచ్చునన్నారు.

సామర్లకోట మునిసిపల్ ఉపాధ్యాయుల నిరాహారదీక్ష

కాకినాడ, డిసెంబరు 3: తమజీతాలు చెల్లించవలసిదిగా కోరుతూ సామర్లకోట పురపాలక సంఘం ఉపాధ్యాయులు అంచెల వారీ నిరాహార దీక్ష సాగిస్తున్నారు. నాలుగు నెలలుగా సామర్లకోట పురపాలక సంఘంవారు వారికి జీతాలు చెల్లించలేదని తెలుస్తున్నది.

దినఫలం

నూతన వ్యవహారాలకు: డిశంబరు 14 సోమవారం—తిథి మంచిది. రాత్రి గం. 9.8 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది. 15 మంగళవారం మంచిది.

ప్రయాణాలకు: డిశంబరు 14 సోమవారం—తిథి మంచిది. రాత్రి గం. 9.8 వరకు నక్షత్రం మంచిదికాదు. (కాలదండయోగం సామాన్యం) తరువాత మంచిది. (ధూమ యోగం మంచిదికాదు) 15 మంగళవారం తిథి మంచిది. నక్షత్రం మంచిది. (స్థిరయోగం సామాన్యం).

(వర్జ్యముచు, దుర్ముహూర్తముచు గమనింపవలెను).

జన్మదినఫలం: డిశంబరు 14: ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు క్రమమీద నెరవేరతాయి. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి రాగలదు. అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి యుదిదవకటకంటే బాగుంటుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

14-12-1970 సోమవారం

శ్రీ ఏం. 1892 హేమంత ఋతువు 23

మేషం

వృత్తిలో పాటవారి పోటీ తగ్గుతుంది. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. ఆశ్వినీ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

వృషభం

అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. నూతన విషయాలను తెలుసుకుంటారు. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మిథునం

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆర్ద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగంలో మెప్పుకుదరని కార్యభారాన్ని మోస్తారు. మీ తాలూకు వస్త్రములు పోయే సమాదశం ఉంది. ఆశ్లేష నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. నివాసములో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది. పుబ్బా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. సిరిస్థితి సవ్యపథాలు అనుకూలంగా ఉంటాయి. ధైవ కార్యాలు నెరవేరతాయి. ఉత్తరా నక్షత్రజాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

తుల

వ్యాపారంలో మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్వాతి నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

వృశ్చికం

వృత్తిలో ప్రయాస కలుగుతుంది. సిరిసాములో కూడిన వ్యవహారాల్లో జాగ్రత్త తీసుకోవడం తగదు. ప్రయాణాలు వ

విశాఖజిల్లాలో రైతులకు ఈఏడు రు.4కోటు బుణాలు

విజయనగరం కేంద్ర సహకారబ్యాంకు కార్యదర్శి వెల్లడి

(స్వకీయ విలేఖరి)

విజయనగరం, డిశంబరు 13: విజయనగరం జిల్లా కేంద్ర బ్యాంకుకు చెందిన ఫీల్డ్ కార్యదర్శులు, విశాఖపట్టణంజిల్లాలోను, శ్రీకాకుళం జిల్లాలోని సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం, పాలకొండ, టిపురుపల్లి తాలూకాలలోని పలు సహకార సంఘాల ప్రతినిధులు, జాతీయకృతమైన బ్యాంకుల విశాఖ, విజయనగరంల ప్రతినిధులు కేంద్ర సహకార బ్యాంకుఆధ్వర్యంలో యీ నెల 9వ తేదీ నుండి డిసెంబరు వరకు సమావేశమై, ఈ ప్రాంతంలోనే పంటలకు పంటలవారీగా ఇచ్చే ఆర్థికసాయాన్ని గురించి చర్చించారు. వ్యవసాయశాఖ ప్రతినిధులు యీ చర్చలలో పాల్గొన్నారు.

ఈ సహకార బ్యాంకు కార్యదర్శి శ్రీ ఎస్. 1969—70లో రాబడి, ఖర్చుల పద్దులను ముగించి వచ్చిన బుణ పద్దులని సమీక్షిస్తూ గతసంవత్సరం వ్యవసాయపు పనులకు రు. 22 లక్షలను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు లోపలికి మరింత పెద్ద మొత్తాన్ని పిల్లలు, మధ్యతరగతి, సన్నకారు రైతులకు బుణాల అవసరాలు పూర్తిగా తీరేటట్లు చూడవలసిందని ఫీల్డ్ ఆఫీసర్లకు ఆయన సూచించారు. ఉత్పత్తిని పెంచే ఉద్దేశంతో బుణాలనిచ్చే విధానాన్ని అవలంబించి రైతులకు, కవులుదార్లకు అప్పులనీయాలని ఆయన సూచించారు. ఈ అప్పులలో కొంత భాగాన్ని సమయంలో ఎరువుల రూపంలో ఇవ్వాలని ఆయన సూచించారు.

1970—71లో వ్యవసాయ పనులకు 400 లక్షలు బుణాలు నివ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు.

సహకారరంగంలోకి అత్యధిక రైతులను తీసుకొని కార్యక్రమాన్ని చేపట్టడానికి కాసింకోట తాయతీ సమితిని, తొబ్బిలి సమితిని ఎంపికచేశారు. సహకారసంఘాలు, వాణిజ్య బ్యాంకులు ఒక బుణాల పథకాన్ని ఈ సమావేశంలో తాత్కాలికంగా అంగీకరించారు. వాణిజ్య బ్యాంకులకు అప్పులకు దరఖాస్తులు పెట్టేటప్పుడు తాము సహకార సంఘం వద్ద అప్పు తీసుకోలేదన్న సర్టిఫికేట్‌ను పంపవలసి ఉంటుంది.

బకాయిలను గురించి ఫీల్డ్ ఆఫీసర్లు ఆలోచించి, ఏటి వసూళ్లకు ఒక కార్యక్రమాన్ని రూపొందించారు.

తాకీదుల్లపై వ్యాయశాస్త్రరీత్యా తీసుకోవలసిన చర్యలను యీ సమావేశానికి హాజరైన విజయనగరం, పాలకొండ, టిపురుపల్లి తాలూకాల అధికారులు వివరించారు. బకాయిల్లో సహకారానికి వారు పోలీసుల సహాయం కోరారు. బుణాల పరిమితిని అయిదు రైతులకు పెంచాలని రిజిస్ట్రార్‌కు సంఘం విజ్ఞప్తి చేసింది.

తాకీదార్లసంఘం బకాయిల వసూలును గురించి సహకార సంఘాల కార్యకలాపాలకు అడ్డుపట్టించుకోవకపోయినా యీ బకాయిల వసూలుకు వీలుగా 71వ సెక్షను క్రింద ఇచ్చే రికవరీ సర్టిఫికేట్లను జారీచేసే పద్ధతిని మరింత సులభతరం చేయాలనికూడా కోరారు.

—:o:—

దావాజీగూడెంలో నాటిక పోటీలు

గన్నవరం, డిశంబరు 13: కృష్ణాజిల్లా దావాజీగూడెం గ్రామ యువక మండలి ఆధ్వర్యమున "చిన వెంకన్నయుడు మెమోరియల్ కళా నికేతన్;; నాటిక పోటీలు, ఏకపాత్రాభినయం పోటీలు 1971 జనవరి 8 నుండి 11 తేదీలలో జరుగుతాయి.

ఈ పోటీలకు గౌరవ సభాధ్యక్షులు డాక్టర్ పి. యల్. [illegible]యుడు. అధ్యక్షత వహించిన సంఘం అధ్యక్షులు శ్రీ [illegible]ముం. జగదీశ్వరరావు సర్పంచ్ బుద్ధవరం. ఉపాధ్యక్షులు శ్రీ గొంది వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు బుద్ధవరం. మరియూ కార్యనిర్వాహక సభ్యులు. తదితర సభ్యులు పాల్గొంటారని తెలుస్తున్నది.

పోటీలలో పాల్గొన దలచిన నాటకాలు వారు దరఖాస్తులు ప్రవేశ రుసుముతో సహా డిశంబరు 5 వ తేదీలోగా చేరునట్లు శ్రీ కె. వెంకటరత్నం కోశాధికారి. హోటల్ ప్రగతి, గన్నవరం, కృష్ణాజిల్లా అను చిరునామాకు పంపవచ్చును.

ఈ పోటీ కృష్ణా, గుంటూరు జిల్లాలకు మాత్రమే పరిమితమై యున్నట్లు అధ్యక్షులు శ్రీ యం. వెంకట్రావు తెలిపారు. పోటీలో విజేతలకు ఉత్తమ ప్రదర్శనకు రు. 200 లు ద్వితీయ ప్రదర్శనకు రు. 150, లు వగదు బహుమతులుంటాయని ఇవి గాక శాశ్వత రజత షీల్డు కూడా బహుకరింపబడతాయని తెలిపారు.

పోటీలో పాల్గొన దలచిన సమ బుముల వారికి "నిబంధనావళి;; ఉచితముగా పంపగలరని శ్రీ ఎం. వెంకట్రావు తెలిపారు.

—:o:—

చౌడవాడలో 103 ఇండ్ల దగ్ధం

రెండు సంవత్సరాల పసిబాలుని ఆహుతి

చోడవరం, డిశంబరు 13: విశాఖపట్నం జిల్లా చోడవరం తాలూకా చౌడువాడ గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో 103 ఇండ్లు దగ్ధమైనాయి. రెండు సంవత్సరాల వయస్సుగల పసిబాలుడు అగ్నికి ఆహుతి అయినాడు. రు 50 వేలమేరకు నష్టం వాటిల్లినట్లు అంచనా.

వ్యవసాయమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం గుంటూరుజిల్లా ముప్పాళ్లలో పశుగణాభివృద్ధి ఉపకేంద్ర భవనానికి ప్రారంభోత్సవం చేశారు. శాసనసభ్యురాలు శ్రీమతి భవనం అయ్యపదకూడా వేదికపైన ఉన్నారు.

డోకురుపాడులో 307 గృహాల దగ్ధం

రు. 2 లక్షల ఆస్తి నష్టం

వలాస, డిశంబరు 13: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ సమితిలోని డోకురుపాడు గ్రామంలో టీవల సంభవించిన అగ్నిప్రమాదంలో 307 గృహాలు దగ్ధమైనాయి. రెండు లక్షల రూపాయలు విలువగల ఆస్తి నష్టమైనట్లు అంచనా. అగ్నిప్రమాదం వల్ల రెండు వేల మంది పౌరులు నిర్వాసితులయినారు. వారి పలలు పూర్తిగా దగ్ధమైనాయి.

ఆర్థిక సహాయం సమకూర్చడం కోసం వత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమితి అధ్యక్షులు అగ్నిబాధితులకు చెప్పారు. సహాయం చేయవలసిందిగా కోరుతూ సమితి అధ్యక్షులు ప్రభుత్వానికి తంతి యిచ్చారు.

పంతగుడిపాడులో మహిళా యంత్రం

నర్సారావుపేట, డిసెంబరు 13: పరి పైరును కోసి, నూర్చి, ధాన్యాన్ని తూరుపారపట్టి సంచులకు అందించే యంత్రం పని చేయుటను, పంతగుడిపాడు, విప్పర్ల గ్రామములో రైతులకు ప్రదర్శించినారు. ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ పరిశ్రమల సంస్థ వారు తమ యంత్రాన్ని రు. 80,000 వెచ్చించి యకరములో పని చేయుటకు రు. 40 లకు అద్దెకు ఇచ్చుటకు ఏర్పాటు చేసినారు. నర్సారావుపేట జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీ యం. కోటేశ్వరరావు, సమితి బి. డి. ఒ శ్రీ యం. గోపాల కృష్ణారెడ్డి, కార్పొరేషన్ అసిస్టెంటు జల్లా మేనేజరు శ్రీ మహేశ్వరరావులు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినారు.

యంత్రం పని పైరును కోసి, నూర్చి ధాన్యాన్ని తూరుపారపట్టి గోతాములకు అందిస్తుంది. గడ్డిని తుక్కు చేసి, వెనుక జార విడుస్తుంది. రోజుకు 5 యకరములలో కోత, నూర్పిడి చేసి సాయంత్రానికి ధాన్యాన్ని ఇంటికి తెచ్చుకొనవచ్చును. రైతులకు అందుబాటులో సమయానికి అద్దె రు. 80 నుంచి రు. 40 లోకి తగ్గించబడింది.

నాగార్జునసాగరు ప్రాంతములో వరి పొలాలకు మక్కువగా ఆరు తడిన చేయు వారికి ఈ యంత్రం బాగా పనుంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

పశ్చిమగోదావరిజిలా ఎన్. జి. ఓల సంఘం

ఏలూరు, డిసెంబరు 13: పశ్చిమ గోదావరి జిల్లా ఎన్. జి. ఓ. సంఘానికి ఈ క్రిందివారు నూతన కార్యవర్గంగా ఎన్నికైనారు.

శ్రీ బి. వి. బ్రహ్మణ్యశాస్త్రి, అధ్యక్షులు, శ్రీ వి. వసంతరాజు సహాధ్యక్షుడు; శ్రీ బి. వి. నారాయణరావు, శ్రీ ఎస్. వి. సోమేశ్వరరావు ఉపాధ్యక్షులు, శ్రీ వి. సుబ్బారావు కార్యదర్శి శ్రీ బి. కృష్ణమోహన్‌రావు శ్రీ పి. రాఘవులు, శ్రీ వి. వి. కామేశ్వరరావు సహాయ కార్యదర్శులు, శ్రీ ఎస్. వి. సత్యనారాయణ కోశాధికారి. (స్వ.వి.)

బందరు షావు నెయ్యోగుల సంఘం

బందరు, డిశంబరు 13: బృందావన యూనియన్ అండ్ క్లాత్ షావు ఎంప్లాయీస్ యూనియన్ ద్వితీయ వార్షికోత్సవం ఇక్కడ శ్రీ కొత్త సత్యనారాయణరావు (పీరల షావు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు) అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ జంగాల లక్ష్మీనారాయణ ప్రవేశపెట్టిన వార్షిక నివేదిక, జమాఖర్చులు ఆమోదించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. సర్వశ్రీ తుమ్మలూరి నరసింహరావు (అధ్యక్షులు) తంగిరాల వెంకట సుబ్బారావు, (ఉపాధ్యక్షులు) జంగాల లక్ష్మీనారాయణ(కార్యదర్శి),జట్టూరి సత్యనారాయణమూర్తి (ప. కా.) పురిమిళ్ల కృష్ణమూర్తి (కోశాధికారి), బి. వి. దుర్గారావుశాగు, మరుపల్లి మాణిక్యాలరావులు ఎన్నికయినారు. సాయంత్రం జరిగిన బహిరంగసభకు శ్రీ జి. వి. సుబ్బయ్యశెట్టి అధ్యక్షత వహించారు.

గన్నవరం సమితి బడ్జెట్

గన్నవరం,డిశంబరు 13: గన్నవరంసమితిలో 1970—71 రాబడి రు. 35,52,480 వ్యయం రు. 15,91,500 లు.

1971—72లో రాబడి 26,48,260 రూపాయలు. వ్యయం 15,76,800 రూపాయలు.

1971—72 లో యీ దిగువ విధంగా డ్రెట్ కేటాయింపు జరిగింది.

రహదార్లు	రు.	70,800
వైద్యం, ప్రజారోగ్యం	రు.	2,31,000
వ్యవసాయం	రు.	79,800
పశు పోషణ	రు.	42,000
స్త్రీ సంక్షేమం	రు.	10,800
పి. డి. పద్దు	రు.	2,23,500
సాంఘిక సంక్షేమం	రు.	1,85,500
సైనరు ఇరిగేషన్	రు.	22,300
విద్య	రు.	9,72,900
పుష్టికర ఆహార పథకం	రు.	50,100

పంతెనల నిర్మాణం

గన్నవరం, డిశంబరు 13: గన్నవరం సమితి గోగల రోడ్డుకు 50 శాతంమేరా ఈ దిగువ రోడ్లు వంతెనలు నిర్మాణానికి రు 52 వేలు సుంకాలు జరిగినవి ఇన్‌చార్జిబ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు అబ్దుల్‌వహాబ్ పత్రికా లేఖరులకు తెలియజేశారు.

స్థానిక సంఘ సమావేశమునకు సమితి అధ్యక్షులు డాక్టర్ పి. రుత్ల్.రాయుడు అధ్యక్షత వహించారు.

వివరాలు: పిర్యాదు డైనవరంవద్ద రు 20 వేలు.

దీనులదాగు వంతెనకు రు 18 వేలు. పెట్లవల్లివద్ద రు 10 వేలు. బంగ్రపాడు వద్ద రు 4 వేలు. తరిగొప్పుల చాగంటిపాడు రోడ్డునకు రు 12 వేలు మరమ్మతులు సమిత్రం సమితి మంజూరు అయింది.

ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల పోటీలు

హైదరాబాద్,డిసెంబరు 13: 1970—71 సంవత్సరానికి బోనలు, రాష్ట్ర అంతర పోటీలను ఆంధ్రప్రదేశ్ క్రీడామండలివారు నిర్వహించ నిశ్చయించారు.

జిల్లా క్రీడాపోటీలు జిల్లాలో 1970 డిసెంబరు అఖరులోగా ముగుస్తాయి.1971 జనవరి మధ్యనాటికి బోనలు పోటీలు ముగుస్తాయి. 1971 ఫిబ్రవరి మూడవవారంలో హైదరాబాద్‌లో రాష్ట్ర పోటీలు నిర్వహిస్తారు.

ఆర్.టి.సి.సిబ్బందికి ఆంధ్రకార్మికావసరం

నర్సాపురం డివిజన్ సంఘం విజ్ఞప్తి

నరసాపురం, డిశంబరు 13 : నరసాపురం డివిజను ఆర్.టి.సి. నేషనల్ వర్కర్స్ యూనియన్ ద్వితీయ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం జరిగింది.

పి.సి.సి. ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ పరకాల శేషావతారం సమావేశానికి అధ్యక్షత వహించారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం. రామచంద్రరావు సంఘ కార్యకలాపాలు వివరించారు.

ఆంధ్రా ఆర్.టి.సి. నేషనల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ తాళాని రామమోహనరావు ప్రసంగించారు.

రాష్ట్రకమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. కుటుంబరావు, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీ జి. దేవసహాయం, ఉపకార్యదర్శి శ్రీ ఎం.టి. నాయుడు పి. సుబ్బారావు, ఎస్.వి. రత్నంలు మాట్లాడుతూ తాత్కాలికంగా పనిచేయుచున్న కార్మికులను పెర్మనెంటు చేయవలసిందని, బస్సుల పరిస్థితిని మెరుగుపర్చవలసిందని, తెలంగాణాలో వలెనే ఆంధ్రలో కూడా కార్మికులకు గృహవసతి పాకర్యములు కల్పించవలసిందని, 1969 సం. రం సెప్టెంబరు 5వ అప్పటిలో జనరల్ మేనేజరు శ్రీ ఎం.ఆర్. ప్రాయి జారీచేసిన సర్క్యులరు అమలుపర్చవలసిందని కార్పొరేషనును కోరారు.

శ్రీమతి గాంధి కార్మికులకు సమర్పించిన ప్రణాళికలను శ్రీ పరకాల శేషావతారం వివరించారు. జిల్లా యూనియన్ అధ్యక్షుడు, శ్రీడి. వి.వి. సాంబశివరావు, కార్మిక నాయకుడు శ్రీ మూలవ్యయకూడా సభలో పాల్గొన్నారు.

శ్రీ జి. దేవసహాయం వందనసమర్పణ చేశారు. (స్వ.వి.)

గన్నవరం సమితి బడ్జెట్

గన్నవరం,డిశంబరు 13: గన్నవరంసమితిలో 1970—71 రాబడి రు. 35,52,480 వ్యయం రు. 15,91,500 లు.

1971—72లో రాబడి 26,48,260 రూపాయలు. వ్యయం 15,76,800 రూపాయలు.

1971—72 లో యీ దిగువ విధంగా డ్రెట్ కేటాయింపు జరిగింది.

రహదార్లు	రు.	70,800
వైద్యం, ప్రజారోగ్యం	రు.	2,31,000
వ్యవసాయం	రు.	79,800
పశు పోషణ	రు.	42,000
స్త్రీ సంక్షేమం	రు.	10,800
పి. డి. పద్దు	రు.	2,23,500
సాంఘిక సంక్షేమం	రు.	1,85,500
సైనరు ఇరిగేషన్	రు.	22,300
విద్య	రు.	9,72,900
పుష్టికర ఆహార పథకం	రు.	50,100

పంతెనల నిర్మాణం

గన్నవరం, డిశంబరు 13: గన్నవరం సమితి గోగల రోడ్డుకు 50 శాతంమేరా ఈ దిగువ రోడ్లు వంతెనలు నిర్మాణానికి రు 52 వేలు సుంకాలు జరిగినవి ఇన్‌చార్జిబ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు అబ్దుల్‌వహాబ్ పత్రికా లేఖరులకు తెలియజేశారు.

స్థానిక సంఘ సమావేశమునకు సమితి అధ్యక్షులు డాక్టర్ పి. రుత్ల్.రాయుడు అధ్యక్షత వహించారు.

వివరాలు: పిర్యాదు డైనవరంవద్ద రు 20 వేలు.

దీనులదాగు వంతెనకు రు 18 వేలు. పెట్లవల్లివద్ద రు 10 వేలు. బంగ్రపాడు వద్ద రు 4 వేలు. తరిగొప్పుల చాగంటిపాడు రోడ్డునకు రు 12 వేలు మరమ్మతులు సమిత్రం సమితి మంజూరు అయింది.

హరిజనుల పరిస్థితి మెరుగుదలకు కృషి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, డిశంబరు 13: హరిజనుల పరిస్థితి మెరుగు పరచడానికి ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు పరచ్చే గ్రామీణ ప్రాంతాలలో సాంఘిక ఉద్రిక్తతలను అరికట్టవచ్చునని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు పేర్కొన్నారు.

కైకలూరు సమీపంలో గొవవరం గ్రామంలో బ్రహ్మానందరెడ్డి నగర్‌కు ఆయన శంకుస్థాపన గావించారు.

63 వేల రూపాయల వ్యయంతో 42 గృహాలను హరిజనుల కోసం నిర్మించనున్నారు. సంవత్సరానికి రెండు మూడు లాటరీల నిర్వహించి రెండు మూడు కోట్ల రూపాయలను వసూలుచేయడానికి రాష్ట్ర సంక్షేమశాఖను పునర్వ్యవస్థీకరించే అంశం ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

ఈ లాటరీలద్వారా ఏ జిల్లాలో వసూలు చేసిన మొత్తాన్ని ఆ జిల్లాలోనే వెచ్చిస్తారని అది హరిజన సంక్షేమానికి వినియోగిస్తారని అన్నారు. కృష్ణాజిల్లా అభివృద్ధి మండలి కృషి, ఆయన ప్రశంసించారు.

1971 జూన్ నాటికి కైకలూరులో సబ్‌స్టేషను నిర్మాణం చేయడానికి వీధి విద్యుద్దీపాలను కొవ్వాడలంక, చింతపాడు, దయ్యంపాడులకు విస్తరింప చేయడానికి రిజిస్ట్రేషన్ విద్యుత్‌బోర్డువారు అంగీకరించారు.

కైకలూరు—కలిదిండి రోడ్డును రోడ్డు, భవనాలశాఖవారుతీసుకోవలసిందిగా కైకలూరు సమితివారు సమర్పించిన వినతిపత్రంలో కోరారు.

ధాన్యంధరలు తగ్గకుండా ఉండడానికి రైతులకు సమర్థత ధర లభించడానికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి, శ్రీ కె. అప్పారావు, శ్రీ ఎస్. వి. నరసింహరాజు సమితి అధ్యక్షులు ప్రసంగించారు. సర్పంచ్ శ్రీ మాగంటి భాస్కరరావు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

—:o:—

తెనాలి మునిసిపల్ వైస్ చైర్మన్

అవిశ్వాస తీర్మానానికి కలెక్టరుకు విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

తెనాలి, డిశంబరు 13 : తెనాలి పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ గొల్లపూడి చంద్రమౌళీశ్వరరావుపై విశ్వాసరాహిత్య తీర్మానం చేయడానికి పురపాలకసంఘం సమావేశం ఏర్పాటుచేయవలసినదిగా కోరుతూ గుంటూరు జిల్లా కలెక్టరుకు నేడు 23 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి నోటీసు సమర్పించారు.

—:o:—

గుంటూరు జూట్ మిల్లులో అగ్నిప్రమాదం

గుంటూరు, డిశంబరు 13 : నిన్న రాత్రి ఎక్కడ బజరంగ్ జూట్ మిల్లులో అగ్ని ప్రమాదం సంభవించి యంత్రాలు, గిడ్డంగి, భవనాలకు అపారనష్టం సంభవించింది. ప్రమాదానికి కారణం ఇంతవరకు తెలియలేదు. రెండున్నరగంటల మూడు లక్షల రూపాయల వరకు నష్టం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అగ్నిమాపకదళంవారు మంటలను అదుపులోకి తెచ్చారు. కాని జనవరి నెలలో [illegible] ఇంకా అల్లుకుంటూనే ఉన్నారు.

వెనుకబడ జిలాగా శికాకుళంను సిఫార్సు చేయని కారణం

ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 13 : కేంద్ర పథకం ప్రకారం ప్రత్యేక రాయితీలను మంజూరు చేయడానికి శ్రీకాకుళం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో ఎందుకు చేర్చలేదో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న శాసన సభలో వివరించారు.

శ్రీయుతులు జి. లచ్చన్న, ఎస్. జగన్నాథంల సూచనా తీర్మానానికి సమాధానంగా సభలో ఒక ప్రకటనచేస్తూ రాష్ట్ర నగటు సూచికన్నా తక్కువ సూచి కలవాటినే ఈ జాబితాలో చేర్చడానికి ఎన్నుకొనే నిబంధనని ఆయన అన్నారు.

ప్రణాళిక సంఘం సూచించిన పద్ధతిలో వివరాలు సేకరించిన అనంతరం ఈ క్రింది జిల్లాలను ఆ జాబితాలో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిందని, ఆయన తెలిపారు. నెల్లూరు, మెదక్, మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, చిత్తూరు అనంతపురం, ఒంగోలు.

ప్రణాళిక సంఘం కేంద్ర మంత్రిత్వ శాఖలతో సంప్రదించి, ఒంగోలు మినహా మిగతా జిల్లాలను ఆమోదించిందని, ముఖ్యమంత్రి చెప్పారు. శ్రీకాకుళం జిల్లా సూచి గ్రామీణ నగటు సూచిలో 90 శాతం కన్నా తక్కువగలదని ఆయన అన్నారు. అందువల్ల వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడానికి ఈ జిల్లాను సిఫార్సు చేయలేదన్నారు.

శ్రీకాకుళం జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించలేదని, గణాంక వివరాలు, ప్రణాళిక సంఘం సూచించిన ప్రమాణాలు ప్రాతిపదికగా వెనుకబడిన జిల్లాలు సిఫార్సు చేయబడినవని, ముఖ్యమంత్రి వివరించారు.

జంతుబలుల నిషేధం బిలు

శాసనమండలి ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 13— ఆంధ్రప్రదేశ్ శాసనమండలి నేడు శాసనసభ ఆమోదించిన రూపంలో జంతువులు—పక్షులు బలి నిషేధం బిల్లుకు ఆమోదం తెలిపింది.

ఈ బిల్లును ప్రయివేటు స్థలాలకు కూడా వర్తింపజేయాలనికోరుతూ శ్రీ జాన్పూడియజ్ఞనారాయణ (జనసంఘ) ప్రతిపాదించిన సవరణతో సహా ప్రతిపక్షాల సవరణలు అన్నీ వీగిపోయాయి.

బిల్లును ప్రతిపాదిస్తూ హోం మంత్రి శ్రీ జలగం వెంగళరావు బిల్లు ఉద్దేశాలను వివరించిన తర్వాత జరిగిన చర్చలో శ్రీయుతులు జాన్పూడి యజ్ఞనారాయణ, గుంటూరు బాబయ్య (అతికమ్యూ) అక్కలకోటయ్య(కా.కాం) కె. రోశయ్య (స్వ) సి.హెచ్. భావయ్యచౌదరి (కా. కాం) ఎం.వి.రెడ్డి(నామి)బి. నాగభూషణం (వ్య. కాం) పాల్గొన్నారు. బిల్లును సాధారణంగా అందరు సభ్యులు హర్షించారు. కొంతమంది బిల్లువలన కలిగే అధికారాలను పోలీసులు దుర్వినియోగం చేయకుండా చూడాలనికోరారు.

మంత్రి శ్రీ వెంగళరావు జవాబిస్తూ, ఒకే సారి బిల్లులో అన్ని అంశాలు చేర్చడంవలన దూకుడుగా ముందుకు పోయినట్లు కాగలదని భావించినందువలననే ప్రయివేటు స్థలాలకు బిల్లును వర్తింపజేసే అంశంచేర్చలేదని, అయితే ప్రభుత్వం ఈ సూచనకు వ్యతిరేకంగా లేదని, బిల్లు యథాప్రకారం అమలు జరిగినప్పుడుకలిగే అనుభవాన్ని చూచిన తర్వాత ప్రయివేటు స్థలాలలో కూడా పక్షుల, జంతువుల బలిని నిషేధించే నిబంధనను చేర్చవచ్చునని అన్నారు.

—:o:—

నర్సాపురంలో టెన్నిస్ పోటీలు

నరసాపురం, డిశంబరు 13 : ఆంధ్రదేశపు ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు యిచ్చుట ఆఫీసర్సు క్లబ్ ఆవరణలో 4—1—71 నుండి 10—1—71 వరకు జరుగుతాయని, మెన్స్ సింగిల్సు డబుల్సు, (స్త్రీ సింగిల్సు, జూనియర్సు, బాలి జూనియర్సు) సింగిల్సు, మెన్స్ సింగిల్సు, డబుల్సు పోటీలు గాక సీనియర్స్‌లో 55 సంవత్సరములు పైబడ్డ వారికి కూడ ప్రత్యేక పోటీలు ఏర్పాటు చేసినని, పోటీలో పాల్గొనేవారు తమ ఎంట్రీలను ఈనెల 22 వ తేదీలోగా తమకు అందచేయాలని కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు 10 వ తేదీన [illegible] తెలియజేశారు. (స్వ.వి.)

స్త్రీ సంక్షేమ కార్యక్రమాలపై ఈ ఏడాది రు 48 లకలు ఖర్చు

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

హైదరాబాద్, డిశంబర్13: రాష్ట్రంలో మహిళా సంక్షేమ కేంద్రాలు, సేవా సదన్‌లు, బాల భవనాలు, కుట్టుపని కేంద్రాలు, వృత్తి శిక్షణా కేంద్రాలు వంటి మహిళా సంక్షేమ కార్యక్రమాల నిమిత్తము ఈ సంవత్సరం రు. 48 లక్షలు ఖర్చు చేస్తున్నారు.

కటోరమైన సాంఘిక ఆచారాలనుంచి మహిళలకు విమోచనం కలిగించి, వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడేందుకు, వారు అర్థికంగా స్వశక్తిపై నిలువగలిగేందుకుకూడా ఈ కార్యక్రమాలు చాలావరకు తోడ్పడుతాయి.

రాష్ట్రంలో మహిళా సంక్షేమ కేంద్రాలు నాలుగు ఉన్నాయి. రాజమండ్రి, హైదరాబాద్, మహబూబ్‌నగర్, కర్నూలు పట్టణాలలో పనిచేస్తున్న ఈ కేంద్రాలపై ఈ ఏడాది రు. 6.25 లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఇవి గాక, అనాథ స్త్రీల, నిస్సహాయులైన వితంతువుల, భర్తలచే విడిచిపెట్టబడిన భార్యల సహాయార్థం ఏడు సేవాసదన్‌లు కూడా రాష్ట్రములో పనిచేస్తున్నాయి.

—:o:—

షెడ్యూల్డుప్రాంతాలు కాని గిరిజన గ్రామాల అభివృద్ధికి చట్టం

శాసనసభలో మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 13 : నేడు రాష్ట్ర శాసనసభలో జనసంఘానికి సభ్యుడు శ్రీ ఎం. వీరరాఘవరావు ప్రతిపాదించిన సవరణ తీర్మానానికి ముఖ్యమంత్రి తరపున ఆర్థికమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి సమాధానమిస్తూ, గిరిజన ప్రజలు నివసించే గ్రామాలన్నింటినీ, రాష్ట్రపతి ఉత్తర్వులో పేర్కొనబడిన షెడ్యూల్డు ప్రాంతాల జాబితాలో చేర్చలేదని, తూర్పు గోదావరిజిల్లా ప్రత్తిపాడు తాలూకాలోని గ్రామాలు ఈ సర్కులర్‌కింకి వస్తాయని తెలియజేశారు.

గిరిజన ప్రజలు నివసించే గ్రామాలకు కూడా, షెడ్యూల్డు ప్రాంతాలలో నివసించే గిరిజనులకు లభించే సదుపాయాలు లభించడానికి గాను శాసనం తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన అన్నారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికిగాను రెండు కోట్ల రూపాయల ప్రత్యేక నిధిని ఏర్పాటుచేయడం జరిగిందని, యిందులో కోటి రూపాయలు షెడ్యూల్డు ప్రాంతాలలో లేని గిరిజన గ్రామాల అభివృద్ధికి ఉద్దేశించబడినవని ఆర్థికమంత్రి చెప్పారు.

అంతకుముందు శ్రీ వీరరాఘవరావు తన తీర్మానంపై ప్రసంగిస్తూ తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడు తాలూకాలో గిరిజనులు నివసించే గ్రామాలు సుమారు 40 ఉన్నవని కాని వాటి అభివృద్ధికి సదుపాయాలు గాని నిధులుగాని యివ్వడం జరుగలేదని అన్నారు. షెడ్యూల్డు ప్రాంతాల అభివృద్ధి పథకాల ప్రయోజనాన్నీ వాటికికూడా అభించడానికి గాను ఆ గ్రామాలను షెడ్యూల్డు ప్రాంతాలలో చేర్చాలని ఆయన అర్థించారు.

—:o:—

గ్రంథాలయ సంఘాల గుర్తింపు నిబంధనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 13: గ్రంథాలయ సంఘాల (రెజిస్ట్రీ అసోసియేషన్స్) గుర్తింపునకు అట్టి సంస్థలకు ఇచ్చే గ్రాంటుల క్రమబద్ధీకరణకు సంబంధించిన నిబంధనలను ప్రభుత్వం తయారు చేసింది.

అట్టి సంఘాల లక్ష్యం ముఖ్యంగా, గ్రంథాలయోద్యమం, గ్రంథాలయాల అభివృద్ధుల మెరుగుదల అయి వుండాలి, అని ప్రభుత్వం తయారు చేసిన నిబంధనలలో ఒకటిగా పేర్కొనబడింది.

గుర్తింపు ఇవ్వబడిన సంఘాలకు, లేక అవి నెలకొల్పిన సంస్థలకు నిధులు లభ్యం అవటంపై ఆధారపడి, ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేస్తుంది.

గ్రాంట్లను అవి ఏ ప్రయోజనం నిమిత్తం ఇవ్వబడినవో అందుకోసమే వినియోగించాలి

—:o:—

భద్రాచలంలో సహజ శాంతి సత్సంఘ శాఖ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 13 : దేశంలో సహజ శాంతి సత్సంఘం వాళ్లవి శాఖను భద్రాచలం పుణ్యక్షేత్రములో స్వామి సహజానందసరస్వతి ప్రారంభిస్తూ, ప్రజలు గురూపదేశం పొంది, గురుబోధలు అనుసరించటం ద్వారా దక్కిన జీవితంలో విజయానికీ, శాంతి సౌభాగ్యాలకు ఆవశ్యకమని ప్రబోధించారు.

గురువు ఉపదేశించే ఆధ్యాత్మిక తత్వం అనుసరించటం ద్వారా అణుబాంబులు మొదలగు మారణాయుధాల ద్వారా వినాశ భయం నుంచి వ్యక్తి విముక్తి పొందగల్గుతాడని స్వామీజీ తెలిపారు.

హిమాలయాల ప్రాంతాన్ని దక్షిణాదిని కూడా స్వామీజీ సందర్శించారు.

నెల రోజులబట్టి

మందుల పరిశ్రమకు ముడిపదార్థాలు

తగినంతగా రవాణా చేసేందుకు ఏర్పాటు

న్యూఢిల్లీ, డిశంబరు 13 : మందుల పరిశ్రమకు కావలసిన ముడిపదార్థాలు తగిన ప్రమాణంలో సరఫరా అయ్యేటట్లు చూచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

తలపెట్టినంతవుగా వచ్చే అవాంతర పరిస్థితిని ఎదుర్కొనగలిగేందుకు, మూల అవుషధాలను (బల్క్ డ్రగ్స్) నిల్వ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు తీసుకున్నది.

ఇటీవల ధరల తగ్గింపు మూలంగా జనం మామూలుగా వాడుకొనే కొన్ని మందులకు గిరాకీ విపరీతంగా పెరిగింది. తత్ఫలితంగా మందుల పరిశ్రమకు ముడిపదార్థాల అవసరం ఎక్కువ అయింది.

పెక్కు ముడిపదార్థాలను ఈవరకే దిగుమతి చేసుకొనడం జరిగింది. కొన్ని వారాలలో మరికొంత సరుకుకూడా రాగలదని అశిస్తున్నారు.

అనివార్యమైన సందర్భాలలో ప్రభుత్వ వాణిజ్య సంస్థ విమానాల ద్వారా మందులు రవాణా చేసుకొనేందుకుకూడా ఏర్పాటు చేస్తున్నది.

తుచ్చిమంకొలంబియాలో వరదలు: 40 మంది మునక

బోగొటా, డిశంబర్ 13 : పశ్చిమ కొలంబియాలో నది కావుకా వరదల భీభత్సంలో ఒడ్డునగల గ్రామాలకు ముంపు సంభవించింది. 40 మంది దాకా నదిలో కొట్టుకుపోయారు.

బోధనా భాషను ఎన్నుకునే స్వేచ్ఛ విద్యార్థులకు ఉండాలి

కరుణానిధి వెఖరిని విమర్శిస్తూ తమిళనాడు స్వతంత్రపార్టీ మహాసభ సూచన

సేలం, డిశంబరు 13 : కళాశాలలలో బోధనా భాష విషయమై తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని విన్న ఇక్కడ ప్రారంభమైన తమిళనాడు స్వతంత్రపార్టీ మహాసభ తీవ్రంగా విమర్శించింది.

ఈ మహాసభ నేడు కూడా కొనసాగుతుంది.

తమిళం బోధనా భాషగా ఉండడాన్ని వ్యతిరేకించేవారు దండనకు గురి అయ్యే రోజు రావచ్చునని ముఖ్యమంత్రి శాసనసభలో చేసిన ప్రకటనను గర్హిస్తూ ప్రతినిధుల సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ముఖ్యమంత్రి ప్రజాస్వామ్య విరుద్ధమైన ఈ ప్రకటనను ఉపసంహరించుకుని, బోధనా భాషను ఎన్నుకునే విషయంలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు స్వేచ్ఛ ఇవ్వాలని తీర్మానం కోరింది.

ఇటీవల మద్రాసులో విద్యార్థులపై పోలీసులు చేలు చేసుకున్నందుకు విమర్శిస్తూ విద్యార్థుల పాఠ్యాల పరిరక్షణకు తమ పార్టీ పూర్తి సుముద్యత యివ్వగలదని మహాసభ పేర్కొన్నది.

కళాశాలలలో ఇంగ్లీషు అధ్యయనానికి పిరియడ్ల సంఖ్య తగ్గించాలని మద్రాసు విశ్వవిద్యాలయం తలపెట్టినందుకు విమర్శిస్తూ మహాసభ మరొక తీర్మానాన్ని ఆమోదించింది. దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదం కలుగడమేకాక, వారికి ఉపాధి అవకాశాలుకూడా తగ్గిపోతాయని హెచ్చరిక చేసింది.

ప్రధానమంత్రి శ్రీమతి గాంధి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రమాదకర విధానం పట్ల మహాసభ ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆ ప్రభుత్వం దేశంలోనూ, వెలుపలకూడా కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకుని పనిచేయవలసి వస్తున్నందున శాంతిభద్రతలను కాపాడలేక పోతున్నదని తెలిపింది.

ప్రజాస్వామ్యానికి, స్వాతంత్ర్యానికి శ్రీమతి గాంధి, ఆమె మద్దతుదారులు తెచ్చి పెడుతున్న ముప్పును ఎదుర్కొనేందుకు జాతీయ, ప్రజాస్వామ్య పక్షాల మధ్య ఎన్నికల సర్దుబాట్లు జరగాలన్న ప్రతిపాదనను మహాసభ పూర్తిగా బలపరచింది.

ఒకరికి మారుగా మరొకరు వోటు చేయకుండాను, రాజకీయపార్టీలు దురాచారాలకు పాల్పడకుండాను చూచేందుకు వచ్చే పార్టీకి ఎన్నికలలో పంచార పోలింగ్ బూత్‌లు ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి మహాసభ విజ్ఞప్తి చేసింది.

రసాయనిక ఎరువుల అమ్మకాలపై విధిస్తున్న పదిశాతం సర్చార్జిని విరమించవలసిందిగా కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ సర్చార్జి వల్ల రైతులు బాగా దెబ్బతింటున్నట్లు అది పేర్కొన్నది.

మహాసభకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి సుమారు వెయ్యిమంది ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ జి. కె. సుందరం అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో ఎక్సైజ్‌ల్ల బెడదను అణచివేసేందుకు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని పునరుద్ధరించాలని మహాసభ సూచించింది.

వివిధ వస్తువుల ధరల పెరుగుదలను ప్రభుత్వం అరికట్టలేకపోయిందని ఆరోపిస్తూ జవులి మిల్లులకు తగినంత ప్రత్తి సరఫరా చేసేందుకు, చేనేత పనివారికి నూలు సరఫరా చేసేందుకు తక్షణం చర్యలు తీసుకోవలసిందిగా మహాసభ కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

డి. ఎం. కె తో తెగతెంపులు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న డి. ఎం. కె. తో తమకు గల ఎన్నికల పొత్తును రద్దు చేసుకోవాలని స్వతంత్రపార్టీ రాష్ట్ర మండలి నిర్ణయించుకున్నది.

కమ్యూనిస్టు మతతత్వ, ప్రాంతీయతత్వ దుష్టశక్తులతో పోరాడేందుకు, భాషాసంస్కృతుల ప్రజాస్వామిక, జాతీయ పక్షాలతో పొత్తు కుదుర్చుకొనేందుకు తక్షణ చర్యలు తీసుకొనడానికి రాష్ట్ర కార్యవర్గానికి మండలి అధికారం ఇచ్చింది.

—:o:—

న్యూఢిల్లీ, డిశంబరు 13: మొత్తం 30.34 కోట్ల రూపాయల వ్యయంతో ఇండియన్ ఎయిర్‌లైన్స్ కొనుగోలుచేస్తున్న 707 బోయింగ్ విమానాలలో మొదటిది నేటి మధ్యాహ్నం ఢిల్లీ చేరుకొన్నది. దేశంలో దీని రాకపోకలు నూతన సంవత్సరాదివాడు ప్రారంభమవుతాయి.

ఆస్తి విలువపై పన్ను విధింపు ప్రాథమికహక్కులకు విరుద్ధం

నడింపల్లి నరసింహారావు విమర్శ: రాష్ట్ర మునిసిపల్ రేట్ పేయర్ల మహాసభ

నెల్లూరు, డిశంబరు 13: జనాన్ని నివసించే ఇళ్ళపై ఆస్తి విలువపై పన్నును విధించే 1965 ఆంధ్రబిల్లుల పురపాలక చట్టం యీ ఆస్తులను పూర్తిగా హరించేదిగా ఉన్నదనీ, ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమైనదనీ నేడు ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ రేట్ పేయర్ల ప్రత్యేక మహాసభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు చెప్పారు.

ప్రభుత్వం తాము పొందిన అధికారాలను మించి వ్యవహరించినందున భవనాల విలువలను నిర్ణయించడానికి రూపొందించిన నిబంధనలు అక్రమమైనవనీ, రాజ్యాంగ వ్యతిరేకమైనవనీ, చెల్లవనీ శ్రీ నరసింహారావు చెప్పారు. విలువల మదింపునకు అనుసరించిన పద్ధతి విచక్షణ చూపుతున్నదనీ, అందువల్ల ఈ పద్ధతి చెడ్డదనీ అన్నారు.

ఈ విధంగా రివిజన్ అక్రమమైనదని అవినీతి చర్యల ఫలితమనీ, ఇది కొనసాగితే రేట్‌పేయర్లు నాశనం కాగలరనీ ఆయన చెప్పారు.

శ్రీ నరసింహారావు ఇంకా ఇలా చెప్పారు. ప్రభుత్వం ఈ దుష్ట విధానాన్నేకొనసాగిస్తే రేట్‌పేయర్లు పన్నులను చెల్లించడానికితమ భవనాలను అమ్ముకోవలసి ఉంటుంది. మన విజ్ఞప్తిని విని, మదింపు అధికార్లను తమ ఏనులను నిలిచేయవలసినదిగా ఆదేశించడానికి మారుగా పురపాలక సంఘాల డైరెక్టర్ జనరల్ నుంచి ప్రభుత్వం వివేదికను కోరింది. నీరో చక్రవర్తి మాదిరిగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. ఇది ప్రజా ప్రభుత్వాన్ని హరిస్తున్నతీరు. నీరు చెమటోడ్చికట్టిన భవనాలలో నీరు ఉండడం అసాధ్య మయ్యే పరిస్థితికి వస్తోంది. పట్టణాలకి వీడ్కోలు చెప్పి, ఇళ్లు వదలుకొనడమో, లేక అధికారులు న్యాయాన్ని గమనించేవరకు పోరాడడమో మనం నిశ్చయించుకోవలసి ఉంది.

పురపాలక సంఘాల శాసనాన్ని సవరించవలసి ఉన్నదంటూ శ్రీ నరసింహారావు ఇలా పేర్కొన్నారు.

నిబంధనలు చేసే అధికారం పూర్తిగా ప్రభుత్వం చేతులలో ఉంది. కుక్కకన్నా తోక పెద్దదయింది. దీని ఫలితంగా కుక్కను తోకయే ఆడిస్తోంది. అందువల్లనే ప్రభుత్వం తన పరిమితిని మించి అధికారాలను తీసికొన్నదని మన్సింకోర్టు తెలిపింది. పెట్టుబడి విలువపై ప్రాతిపదికపై పన్ను విధించే చట్టానికి విరుద్ధమైనదని తీర్పు చెప్పి, దానిని కొట్టివేసింది. ఇప్పుడు అమలు చేయడానికి వీలులేని శాసనం మాత్రంఉంది. ఈ చట్టాన్ని రద్దు చేయకపోయినా, సవరించవలసి ఉంది. కార్యనిర్వాహక సంస్థలు అనుకున్నట్లుగా పనిచేయడం లేదని తేలింది. ఎక్సఆఫీషియో సభ్యత్వాన్ని ఏ ఉద్దేశంతో ఏర్పాటు చేశారో అందుకు అవి ఉపయోగపడడంలేదు. ఈ పరిస్థితులలో మొత్తం చట్టాన్ని రద్దుచేసి, దాని స్థానే నిపుణులను అనుభవం ఉన్న పెద్దలను సంప్రదించి, కొత్త చట్టాన్ని చేయవలసి ఉంది.

రేట్ పేయర్లు ఎదుర్కొంటున్న పరిస్థితిని వివరిస్తూ ఆయన ఇలా అన్నారు.

మధ్యతరగతిలోని వారు అంతకు తక్కువ వర్గం వారు తాము ఉండేందుకుగాను తమకు గల ఆస్తినంతటినీ వినియోగించి గృహాలను కట్టుకుని, వాటిలో కొన్ని భాగాలను అద్దెకు ఇవ్వడం ద్వారా ఉదరపోషణ చేసికొంటున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు గృహవసతి ఏర్పాటు సమస్య విషయంలో మనం ప్రభుత్వానికి సహాయం చేస్తున్నాం. మన సంఘంలో న్యాయవాదులు, వైద్యులు, వ్యాపారస్తులు, అనేక ఇతర వృత్తులకు చెందినవారు సభ్యులుగా ఉన్నారు.

విలువమదింపు అధికార్లు (వాల్యుయేషన్ ఆఫీసర్లు) ఆస్తి పన్నుల రివిజన్‌లో ఇటీవల అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక, అక్రమ, అన్యాయ పద్ధతివల్ల మన రేట్ పేయర్లు దిగ్భ్రమ చెందారు.

కాని, 1965 ఆంధ్ర మునిసిపాలిటీ చట్టం ప్రకారం జనరల్ రివిజన్ పేరుతో పన్నులను 10 నుంచి 15 రెట్లు, కొన్నిసందర్భాలలో 20 రెట్లు, కూడా పెంచారు. అందుచేత గతవారం రోజులుగా మన సభ్యులు ఎంతో ఆందోళన చెందుతూ, సభల ద్వారా తమ కోర్కెలను తెలియజేస్తున్నారు ఈ చట్టంలోని అన్యాయము. అవివేకయుతమయిన నిబంధనలు, జనరల్ రివిజన్ ద్వారా కొందరు ప్రభుత్వ అధికార్లు చూపుతున్న తొందరపాటు రేట్ పేయర్లకు ఆందోళన కలిగిస్తోంది.

అర్ధ శతాబ్దంపాటు అమలులో ఉన్న 1920 మునిసిపాలిటీల చట్టం ప్రకారం ఆస్తి పన్నును భవనాల అద్దె విలువలపై పురపాలక సంఘం మాత్రమే విధించేది.

నివేశనస్థలం మొత్తం విలువలో ఆరుశాతం ఉండేటట్లు అద్దె కంట్రోల్ చట్టంలోని నిబంధనల ప్రకారం అద్దె విలువలనుమదింపు చేసి ఆస్తి పన్ను విధించేవారు కాని 1965 చట్టంలో అనుసరించిన పద్ధతి ప్రమాదకరం అమలులో ఉన్న పన్ను విధింపు పద్ధతిని పూర్తిగా నాశనంచేసి, ఆస్తుల మదింపులో పక్షపాతానికి, అవినీతికి ఎంతో అవకాశం కల్పించింది. ఈ మదింపు అధికార్లు ప్రవర్తనపై అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు చేయడానికి ఎంతో అవకాశం ఉంది.

ఈ ప్రత్యేక మహాసభ నెల్లూరులోని శ్రీ తిప్పరాజు వెంకట సుబ్బయ్య కల్యాణ సదన్‌లో జరిగింది.

ప్రతినిధుల సభ

నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ రేట్‌పేయర్సు అసోసియేషన్ ప్రత్యేక సభ సందర్భంగా ప్రతినిధుల సమావేశం నిన్న సాయంత్రం తిప్పరాజు వారి కల్యాణ మంటపంలో జరిగింది. విజయవాడ, నెల్లూరు, గుంటూరు, పార్వతీపురం, బొబ్బిలి, విజయనగరం, పామర్రుకోట, శ్రీకాకుళం, కాకినాడ, పామ్రూరు, గుడివాడ, ఇమ్మం, తిరువతి, పాలూరు మున్నగు ప్రాంతాల నుండి ప్రతినిధులు విచ్చేశారు. శ్రీ నడింపల్లి వెంకటసుబ్బారావు గారు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీరామమూర్తి సమావేశ ప్రాముఖ్యతను వివరించి ఆస్తి విలువ ప్రాతిపదికమీద విధించుటలో జరుగుతున్న అవినీతిని నివారించి 1965 ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ చట్టములో అవిధానమును సవరించవలెనని అంతవరకు రాష్ట్రవ్యాప్తంగా రివిజను కార్యక్రమమును నిలిపివేయవలెనని తీర్మానమును ప్రతిపాదించారు.

శ్రీ వెలిగేటిరామయ్య, శ్రీ మద్ది మోహనరావ్ (గుడివాడ) సి. హెచ్. రాఘవయ్య (మార్కాపురం) చింతా శ్రీరామమూర్తి, (నెల్లూరు) ప్రభృతులు ప్రసంగించారు.

మంత్రులు కపటులే; సోషలిస్టులుకాదు

న్యూఢిల్లీ, డిసెంబరు 13:— ప్రభుత్వంలోని మంత్రులు సోషస్టులు కారనీ, వారు కపటులనీ రాజ్యసభలో నిన్న స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ లోకనాథ్ మిశ్రా అన్నారు.

గొప్ప సోషలిస్టు మంత్రులు ఇప్పటికే ఐదు ఎకరాల విస్తీర్ణంలోని పెద్ద బంగళాలలో నివసిస్తున్నారు. వారిని మేము సోషలిస్టులని అనము కపటులని అంటాము. అని ఆయన అన్నారు.

మంత్రులకు ఇప్పటి బంగళాలకు బదులు నివాసానికి ఫ్లాట్స్ ప్రభుత్వం నియమించ దలచినదా అన్న ప్రశ్నకు వర్క్స్ అండ్ హౌసింగ్ సహాయ మంత్రి శ్రీ పరిమళభూషణ్ జవాబిస్తున్న సమయంలో శ్రీ మిశ్రా పై విధంగా అన్నారు.

ఫ్లాట్స్‌ను నిర్మించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని శ్రీ భూషణ్ చెప్పారు.

భారత్-నెపాల్ వాణిజ్య చర్చలు తిరిగి వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబరు 13 : భారత నేపాల్ దేశాల మధ్య వాణిజ్య రవాణాలకు సంబంధించి కొత్త ఒప్పందం రూపొందించేటందుకు ఉభయ దేశాల ప్రతినిధి వర్గాల మధ్య జరిగిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. యెట్టి ఫలితాలు లేకుండా వాయిదా పడ్డాయి. తిరిగి ఈ చర్చలు డిసెంబరు 21 : వ తేదీనుంచి జరుగుతాయి.

నిన్నటి చర్చలు యెటువంటి ఫలితాలను ఇవ్వకుండానే వాయిదా పడ్డాయి. ఈ ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలు కాబూల్‌లో జరుగనున్న ఆసియా రాజ్యాల ఆర్థిక వ్యాపారాల మంత్రులు అధికారుల సమావేశానికి హాజరు కావల్సి వున్నది. కనుక చర్చలు అంతకుముందే పడ్డాయి. ఆచర్చలు ఈ నెల్లాళ్ళనుంచి ప్రారంభమవుతాయి.

కాబూల్‌లో వుండగా ఈ రెండు దేశాల ప్రతినిధుల మధ్య విదేశ వాణిజ్య మంత్రుల మధ్య ఇష్టాగోష్ఠి చర్చలు జరుగుతాయనుకుంటున్నారు.

కొన్ని టారిఫ్ అంశాలపైనా రెండు దేశాలో నేపాల్ వ్యాపారానికి సముద్ర మార్గమేగాక భూమార్గాలు కూడా అన్న అంశంమీద తీవ్రమైన భేదాలు ఉన్నాయని తెలుస్తోంది.

నేడే చూడండి!
హృదయాన్నే పూజాసుమంగా ప్రాణప్రియునికి కల్పించే పార్వతి
పూర్తి ఈస్ట్‌మన్ కలర్‌చిత్రం.
శ్రీసుబ్రహ్మణ్యస్వామి కథ
(పురాణ సంభవం)
NAVRANG

పండుగలకు తగింపు ధర పదుపాయం
"ఆల్విన్" రిఫ్రిజరేటర్స్ & బాటిల్ కూలర్స్
నేడే కొని మీ ఇంటిని ఆనందమయం చేసుకోండి!
ఈ ప్రత్యేకసదుపాయం డిశంబరు 31 వరకు పొడిగించబడిన



"ఆల్విన్స్" రిఫ్రిజరేటర్స్
ఆల్విన్స్ మినిఫ్రిజ్ 3.5 C. ft
ఆల్విన్స్-స్నోఫ్రిజ్ 5.1 C. ft
ఆల్విన్స్-పిన్స్ ఫ్రిజ్ 6.2 C. ft
ఆల్విన్స్-క్వీన్ ఫ్రిజ్ 7.0 C. ft
ఆల్విన్స్-కింగ్ ఫ్రిజ్ 9.0 C. ft
& ఆల్విన్స్ బాటిల్ కూలర్స్
120 బాటిల్స్ కెపాసిటీ
రెడీ స్టాకునుండి లభించు
మీకు దగ్గరలో వున్న మా ఆఫీసులలో ఈ ప్రత్యేక సదుపాయం పొం
Grams: IRACIORS Phone: 406
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
(H. O.) ప్రభు నిలయం, లబ్బీపేట, విజయవాడ-2
బ్రాంచీలు: G. N. T. రోడ్, ఏలూరు, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ.

ఆత్మశాంతి
బావా! మా శేషు బావా! కనుమూసి తక్కి శేషుడైనావా?

శ్రీరామ సన్నిధికి, మా చెల్లితో నీవు నవ్వుతూ నేలుతూ నడిచి వెళ్ళావు అదృష్ట శాలివై అక్కడే స్థిమిలో నీవమైనావు—చెల్లికి దూరమైనావు మార్యునివలె శోభించ వలసిన నీవు మెరుపువై క్షణములో మాయమైనావు మా గుండెలో కన్నీటి కడలి పొంగింది పొంగి పొరలి లోలోనే ఇంకిపోయింది కడ కన్నీటి బిందు వొక్కటే మిగిలింది అది నీ ఆత్మశాంతికై నిలిచి వుంటుంది ముప్పది ఏళ్ళలో మారేళ్ళ మంచి సాధించావు మూడేళ్ళలో వెయేళ్ళ ప్రేమ బోధించావు
క్రిష్ణరాయల మొదలు కెన్నెడీ వరకు చిన్న వయసులోనే పెద్దవై, పోయారు ఆ జాతి వాడివే నీవు—ఆ నీతి నీడవే నీవు ఈ జగతిలో నీవు అదృశ్యమైనా మనసులో స్థిరముగా నిలిచి ఉంటావు.
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః
పద్మనాభం
9. నాగార్జున నగర్,
మద్రాసు—24.
నిర్యాణం
6 12—70

భారత్-పాకిలమధ్య ఉద్రిక్తత సడలించేందుకు చర్యలు

విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ వివరణ: కరాచీతో వాణిజ్యసంబంధాలపై ఆశాభావం

న్యూఢిల్లీ, డిశంబరు 13

ఉద్రిక్తత సడిలింపు విషయంలో పాకిస్తాన్‌లో అనుకూల ధోరణి ఏమైనా కనపడితే దానిని భారత్ ప్రోత్సహించవలసివున్నదని విదేశ వ్యవహారాలమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఇటీవల ఎన్నికల దృష్ట్యా పాకిస్తాన్‌లో పరిణామాలను గురించి విదేశ వ్యవహారాల శాఖ పార్లమెంటు సంప్రతింపుల సంఘం నిన్న ఇక్కడ రెండు సార్లుగా జరిపిన సమావేశాలలో విస్తృతంగా చర్చలు జరిపింది.

భారత— పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్య సంబంధాలు ప్రారంభంకాగల అవకాశాలనట్లు స్వరన్‌సింగ్ ఆశాభావం వ్యక్త పరచారు. ఉభయ దేశాల ఆర్థిక సంబంధాలలో పరస్పర ఆధారభూతం కావచ్చునని ఈ సమావేశంలో ఆయన చెప్పినట్లు తెలుసున్నది. అయితే ఆర్థిక సంబంధాలు పరస్పర ప్రయోజనకరం కావాలన్నది ప్రధానాంశమని ఆయన అన్నారు.

ఉద్రిక్తత సడలింపునకు, ఉభయ దేశాల మధ్య సంబంధాలు మెరుగు పరచడానికి అన్ని విధాలా కృషి జరగాలని సభ్యులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం పాకిస్తాన్ రాజకీయ వ్యవస్థలో సంభవించే మార్పులు భారత దృష్ట్యా మంచి పరిణామం కాగలదని వారు భావించారు.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య శక్తులు పుంజుకొనడం తనకు సంతోషం కలిగించిందని సక్రమ మార్గంలో అవి పురోగమించగలవని తాను ఆశిస్తున్నానని స్వరన్‌సింగ్ అన్నారు

భారత— నేపాల్ సంబంధాల పై జరిగిన చర్చలో స్వరన్‌సింగ్ మాట్లాడుతూ ఉభయ దేశాల మధ్య వాణిజ్యం దెబ్బతినకుండా, నేపాల్ సహేతుకమైన విధానం అవలంబించ గలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

నేపాల్‌కు భారత్ తోడ్పడాలని చర్చలో పాల్గొన్న సభ్యులంతా సూచించారు. నిన్న ఇక్కడ భారత్—నేపాల్‌ల మధ్య ప్రారంభమైన కొత్త వాణిజ్య రవాణా ఒప్పందంపై చర్యలు విజయవంతం కాగలన్న ఆశాభావాన్ని సభ్యులు వ్యక్త పరచారు.

నోబెల్ బహుమతుల ప్రదానోత్సవం

స్టాక్‌హోమ్ చేరడానికి రష్యన్ రచయిత నిరాకరణ

స్టాక్‌హోమ్, డిసెంబరు 13: అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, అర్జెంటీనా, స్వీడన్ దేశాలకు చెందిన ఏడుగురు ప్రొఫెసర్లకు రాజు గుస్టాఫ్ ఎడాల్ఫ్ 11 వతేదీననోబెల్ బహుమతులు ఇచ్చి గౌరవించారు. సాహిత్యం నోబెల్ బహుమతి స్వీకరించవలసిన రష్యన్ రచయిత శ్రీ అలెగ్జాండర్ సోల్జెనిత్‌సిన్ మాత్రం బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరు కాలేదు.

నిన్న 52 వ జన్మదినోత్సవం జరుపుకుంటున్న శ్రీ సోల్జెనిత్‌సిన్ సోవియట్ అధికారులు తిరిగి తమను స్వదేశానికి రానివ్వరన్న భయంతో స్టాక్‌హోమ్ రాడానికి నిరాకరించారు. ఆయన రచనలను సోవియట్ అధికారులు ఇదివరకే నిషేధించారు.

అమెరికాలో రైల్వే సిబ్బంది సమ్మె విరమణ

వాషింగ్టన్, డిసెంబరు 13 : దేశ వ్యాపితంగా రైల్వే సిబ్బంది జరుపుతున్న సమ్మె నిన్న విరమించబడింది. రాత్రినుంచి మామూలుగా రైళ్లరాకపోకలు కొనసాగనున్నవి.

సమ్మె జరుపుతున్న వారిలో సగంమంది (2 లక్షలు) సభ్యులు కూడిన బ్రాక్ సంఘం సమ్మె విరమణను అంగీకరించింది.

గృహనిర్మాతలారా
కంట్రాక్టరులారా!
శిల్పనిపుణులారా!
కెమ్‌ప్లాస్ట్
PVC కొళాయి గొట్టములు
మీ కట్టడములకు నిర్మాణములకు
సాధారణంగా వుపయోగించే
GI కొళాయి గొట్టములకంటె
6 అదనపు లాభాలు
1. తక్కువ వెల
2. నిర్మాణపు ఖర్చు తక్కువ
3. దీర్ఘకాలపు మన్నిక
4. నిర్మాణ సౌలభ్యము
5. రాపిడివల్ల తక్కువ నష్టము
6. నున్నటితలము
కెమ్‌ప్లాస్ట్
PVC కొళాయి గొట్టాలు
విశిష్టతకు పూచీగా వుంటాయి
కెమ్‌ప్లాస్ట్ PVC కొళాయి గొట్టములు ప్రపంచ ప్రసిద్ధిని పొందిన B.F. గుడ్‌రిచ్ కెమికల్ కంపెనీ, యు.యస్.ఎ. వారి సాంకేతిక సహకారముతో మెట్టూర్‌డామ్, కెమ్‌ప్లాస్ ఫ్యాక్టరీలో తయారుచేయబడినవి.
మీ నిర్మాణాలను వీటితో నిర్మించి 6 అదనపు లాభాలను పొందండి
కెమ్‌ప్లాస్ట్ PVC కొళాయి గొట్టములు
Chemplast
IS నిర్దేశము: 4985-1968
తయారుచేయువారు:
కెమికల్స్ అండ్ ప్లాస్టిక్స్ ఇండియా లిమిటెడ్
రన్ బిల్డింగ్స్, 175/1 మౌంటు రోడ్డు, మద్రాసు-2,
ఆంధ్రప్రదేశ్‌లో పంపకపువారులు:
సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఏజెన్సీస్) ప్రైవేటు లిమిటెడ్
7-3-692 రాష్ట్రపతి రోడ్డు, శకింద్రాబాదు ఎ.పి; ఫోను 74591—తంతి SICAL;
13-90 పరి స్ట్రీటు, విజయవాడ-1. ఫోను 4251—తంతి SICAL;
21-35-18 కనకమహాలక్ష్మి అమ్మవారి స్ట్రీటు, విశాఖపట్టణము-1.
ఫోను 2447 & 2446—తంతి GOODWILL
CP:5882